# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :మంగళవారం 22 ఏప్రిల్ 2025

DIGITAL EDITION

# మా రాష్ట్రానికి రండి..

## వ్యాపారవేత్తలకు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం..



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంపాలుపంచుకుంది.తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది.తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలు ఉన్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు.


# పకడ్బందీగా 'భూభారతి' అమలు చేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ 'భూభారతి' చట్టాన్ని పకడ్బందీగా అమ లు చేస్తామని, ధరణితో నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.రాష్ట్రంలోని నాలుగు మం డలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని జూన్ 2 నుంచి ఇక్కడి భూసమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. చందంపేటను పైలెట్ మండలంగా ఎంపిక చేస్తామన్నారు. సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వలేదని కంభాలపల్లి, పొగిళ్ల, తెల్దేవరపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులు, రైతులు మంత్రి దృష్టికి తీసుకురాగా, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణితో మోసం చేసిందన్నారు. 'భూభారతి'తో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని మంత్రి హామీ ఇచ్చిరు. గతంలో పట్టాలు ఇచ్చిన డీలిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



# కెప్టెన్‌కు బహుమతిగా గోల్డ్ ఐఫోన్..

ప్రజా గొంతుక డెస్క్ పాకిస్థాన్ సూపర్ లీగ్ లోని కరాచీ కింగ్స్ తమ క్రికెటర్లకు హెయిర్ డ్రయ్యర్, ట్రిమ్మర్‌లను కానుకలుగా ఇవ్వడం చూశాం. అయితే.. లాహోర్ క్యాలండర్స్ మాత్రం ఓ అడుగు ముందుకేసి తమ కెప్టెన్ షాహీన్ అఫ్రిది కి బంగారు ఐ ఫోన్‌ను గిఫ్ట్‌గా అందించింది.దాంతో, అఫ్రిదితో పాటు క్యాలండర్స్ జట్టు ఆటగాళ్లు ఆశ్చర్యానికి గురయ్యారు.కెప్టెన్‌గా, పేసర్‌గా రాణిస్తూ లాహోర్ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు అఫ్రిది. దాంతో, అతడి కోసం ప్రత్యేకంగా 24 క్యారట్ల బంగారంతో ఐ ఫోన్ 16 ప్రోను తయారు చేయించింది యాజమాన్యం. ఈస్టర్ సంబర్భంగా మైదానంలో అతడిని ఆశ్చర్యపరుస్తూ ఈ స్పెషల్ గిఫ్ట్‌ను అందించింది. అఫ్రిది ఫోన్ ఉన్న బాక్స్‌ను ఓపెన్ చేయగానే పక్కనే ఉన్న ఇంగ్లండ్ ఆటగాడు సామ్ బిల్లింగ్స్ షాకయ్యాడు.



# 12 గంటలకు తెలంగాణ ఇంటర్ ఫలితాలు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణరాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఫలితాలు ఏప్రిల్ 22వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్నట్టు ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ మొదటి, రెండో సంవత్సరాల పరీక్ష ఫలితాల కోసం లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వివరాలను వెల్లడించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరైన ఫలితాలను విడుదల చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ కూడా హాజరువుతారని పేర్కొన్నారు. ఫలితాల విడుదలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్టు తెలుస్తోంది.




# రైతులకు తీపికబురు..

## త్వరలోనే ఖాతాల్లోకి డబ్బులు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలో యాసంగి సీజన్ రైతు భరోసా సాయాన్ని అకౌంట్లలో జమ చేసేందుకు కసరత్తు చేస్తుంది. 4 ఎకరాలలోపు రైతులకు ఇప్పటికే సాయం అందించగా, ఆపైన భూమి ఉన్న రైతులందరికీ పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయనున్నారు.ఇందుకోసం రూ.4 వేల కోట్లు అవసరమని అధికారులు భావిస్తున్నారు. నిధుల సర్దుబాటు అనంతరం డబ్బులు జమపై ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశం ఉంది.యాసంగి పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ గత రెండు నెలల కిందటి నుంచే ప్రారంభమైంది. ఇప్పటి వరకు నాలుగు ఎకరాలలోపు రైతులకు రైతు భరోసా డబ్బులు పడ్డాయి. త్వరలోనే 4 ఎకరాలు, ఆ పైన ఉన్న రైతులందరికీ పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయనున్నారు. దీనికి రూ.4 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. వీటిని పంపిణీ చేస్తే యాసంగి రైతు భరోసా పూర్తవుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. రానున్న జూన్ లేదా జులై నెలలోనే మళ్లీ వానాకాలం పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పేరుతో ప్రభుత్వం రైతులకు అందించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి కూడా అధికారులు కసరత్తు చేస్తున్నారని సమాచారం. ఇందుకోసం దాదాపు రూ.9 వేల కోట్లు అవసరమవుతాయని అధికారులు చెబుతున్నారు.




# భారీగా తగ్గిన ఉల్లి ధరలు...

ప్రజా గొంతుక డెస్క్ ఉల్లి ధరలు బాగా తగ్గినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉల్లిపాయల ధరలు తగ్గుముఖం పట్టాయి. తెలంగాణలోని హైదరాబాద్ మలక్‌పేట్ మార్కెట్‌లో క్వింటాల్ రూ.1200 ఉండగా, కనిష్ఠంగా రూ.500 వరకు పలుకుతున్నాయి. ఉల్లి ధరలు గతంలో భారీగా పెరగడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు.ఈ క్రమంలో బహిరంగ మార్కెట్‌లో గత నెలలో కిలో రూ.40 వరకు ఉన్న ధర ఇప్పుడు రూ.15కు పడిపోయింది. ఈ నేపథ్యంలో యాసంగి దిగుబడి మరింతగా పెరగడంతో ఈ నెలాఖరుకు మరింతగా ధరలు తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఉల్లి రైతులు తమకు ఆదాయం లేక నష్టపోతున్నమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. గత కొంతకాలంగా క్రమ క్రమంగా పెరుగుతూ వచ్చిన ధరలు ఇప్పుడు భారీగా తగ్గడంతో సామాన్యులకు ఊరట లభించింది.



# భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వాగతం పలికిన అర్చకులు మరియు అధికారులు.స్వామివారికి పూజలు చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ కవితతో వెంట ఉన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు,హరిప్రియ, చంద్రావతి దర్శనం అనంతరం శ్రీ లక్ష్మి తాయారమ్మ వారి ఆలయంలో వేద ఆశీర్వచనం ఇచ్చిన పండితులు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబ్రహం నగర్ అంగన్వాడి సెంటర్ 3లో పోషణ పక్షం సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ :



రామకృష్ణాపూర్ లోని అబ్రహం నగర్ అంగన్వాడి సెంటర్ 3 లో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్మూర్తి ఆధ్వర్యంలో పోషణ పక్షం సంబురాలు నిర్వహించడం జరిగింది పోషన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా బిడ్డ పుట్టిన 1 వ రోజు నుండి 1000 రోజుల దాకా తీసుకోవలసిన జాగ్రత్త మరియు ప్రాముఖ్యత గురించి తల్లులకు, గర్భిణీలకు బాలింతలకు వివరించడం జరిగింది పిల్లలకు 10 సంవత్సరాల వరకు వేసుకోవలసిన టీకాల గురించి చేప్పడం జరిగింది తదనంతరం అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, రాజేశ్వరి,పుష్పలత, %ూచీవీ% లావణ్య, ఆశ వర్కర్ మాధురి మరియు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ అధికారులు మా పిల్లలను వీధి కుక్కల బారి నుండి రక్షించండి...

భయాందోళనలో కాలనివాసులు చిన్నారులు....

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణంలోని బ్రాహ్మణ బజార్ లో వీధి కుక్కల వల్ల చిన్నారులు గాయాల పాలవుతున్న సంఘటన గత కొద్ది రోజులుగా జరుగుతూనే ఉంది. కాలనీలో పిల్లలను ఆడుకునేందుకు తల్లిదండ్రులు బయటకు పంపిస్తే ఏ సమయంలో వీధి కుక్కలు వెంబడించి చిన్నారులపై దాడి చేస్తాయో అని భయాందోళనలో తల్లిదండ్రులు ఉన్నారు. అదేవిధంగా పగటి సమయంలో కాలనీలో తిరగాలన్న వాహనదారుడు పాదాచారుల వెంట కుక్కలు వెంబడిస్తున్నాయని దానికి కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని కానీవాసులు తెలిపారు. గత రెండు రోజులు క్రితం వీధి కుక్కలు వెంబడించడం వలన చిన్నారి తలకి భారీ గాయం జరిగింది ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బ్రాహ్మణ బజార్ పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల లేకుండా చేయాలనీ ప్రజలు వేడుకుంటున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కు అందజేత.

శివంపేట. ప్రజా గుంతక న్యూస్, ఏప్రిల్ 21 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మన నర్సాపూర్ శాసన సభ్యురాలు ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన గ్రామ పెద్దలు యువకులు బాసంపల్లి శ్రీధర్ గౌడ్ కు 27 వేల చెక్కు అందజేయడం జరిగింది మరియు మన పిల్లుట్ల గ్రామానికి చెందిన మరో చెక్కు ముప్పై తొమ్మిది వేల చెక్కు అందజేయడం జరిగింది అదేవిధంగా మన పిల్లుట్ల గ్రామానికి చెందిన మంగలి శ్రీనివాస్ కొన్ని రోజుల క్రితం కాలు విరిగి అనారోగ్యంతోటి బాధపడుతున్న విషయం తెలుసుకున్న జడ్పిటిసి బాబా మహేష్ గుప్తా 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.



# కొనుగోలుకేంద్రాలు ప్రారంభించిన చింతల వెంకటరామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఏప్రిల్ 21:

మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని అల్లిపూర్, పిల్లుట్ల, లింగోజిగూడ, మరియు రత్నాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ మరియు వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు అంజిరెడ్డి, పెంటా గౌడ్, బల్వంత్ రెడ్డి, కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు,బండారి గంగాధర్,పులిసింగ్ నాయక్,రాఘవరెడ్డి, శంకర్, అల్లిపూర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ సర్పంచ్, చిన్న కృష్ణ, గోపాల్, ఆంజనేయులు, మల్లేష్, ప్రవీణ్ ముదిరాజ్, దుర్గా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, గ్రామాల రైతులు, మరియు సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్మశాన వాటిక పనులను పరిశీలించిన పున్నారెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ భవానీ నగర్,అంబేద్కర్ నగర్లో స్మశాన వాటికలో జరుగుతున్న పనులను చుట్టుపక్కల కాలనీల అసోసియేషన్ల అధ్యక్షులు, కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి.పరిస్థితులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన చర్యలు తీసుకొని, ప్రజలకు లభించే సౌకర్యాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పూర్తైన తరువాత స్మశాన వాటిక శుద్ధిగా, సమగ్రంగా ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు.



# రాష్ట్రాన్ని మెదటి స్థానంలో నిలిపినగొప్పనాయకులుకేసీఆర్

-బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏప్రిల్ 27వ తేదిన వరంగల్ లో నిర్వహించే వేడుకల సన్నాహక సమావేశంలో భాగంగా సోమవారం 125 - గాజుల రామారం డివిజన్ యండమూరి ఎంక్లేవ్ లో నిర్వహించిన నాయకుల కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....అభివృద్ధికి నోచుకోకుండా అడుగడుగునా వివక్షణకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధన ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మి 2001 లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెం.1 స్థాయిలో నిలిపిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చిన నాయకులు మన అధినేత కేసీఆర్ అని అన్నారు. ఇంతటి ఘనతను సాధించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లి మన బలాన్ని చాటాలని అందుకు గాను అవసరమైన అన్ని ఏర్పాట్లను నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ భారీ సంఖ్యలో తరలి వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, యూత్ అధ్యక్షులు తెలంగాణ సాయి, నాయకులు ఇమ్రాన్ బేగ్, మూసా ఖాన్, మక్సూద్, సుంకరి చందు,చెట్ల వెంకటేష్, ఆంజనేయులు, దూలప్ప, రంజాన్, మల్లారెడ్డి నగర్ ఫేస్ -2 అధ్యక్షులు నాగభూషణం, మహిళా నాయకురాలు మామి, దుర్గా, ఊర్మిళ, సాజిదా, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఎవిఎం హైస్కూల్ లో ఘనంగా వార్షిక వేడుకలు

-ముఖ్య అతిథిగా పాల్గొన్న కరస్పాండెంట్ బోసాని బాలరాజు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



విద్యార్థులు విశ్వ విద్యాలయంలో ఉన్నత విద్య పూర్తి చేసిన అనంతరం అందుకునే పట్టా తదుపరి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఏవిధంగా తోడ్పడుతుందో.. ప్రాథమిక విద్య ఒకటవ తరగతిలోకి అడుగు పెట్టడానికి ముందు ప్రీ ప్రైమరీ విద్యాభ్యాసం నర్సరీ, ఎల్ కేజీ, యుకెజి పూర్తి చేసిన చిన్నారులను ప్రోత్సహించడంలో భాగంగా గ్రాద్యుయేషన్ డేను నిర్వహించడం జరుగుతుందని ఎవిఎం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బోసాని బాలరాజు తెలిపారు. గాజులరామారం డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ లోని ఎవిఎం ఉన్నత పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో గ్రాద్యుయేషన్ డే వేడుకలు అత్తహాసంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో బుడిబుడి నడకల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నృత్య ప్రదర్శనలు చేసి చూపరులను ఆకట్టుకున్నారు.వివిధ రకాల వేషధారణ ప్రదర్శనలతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెప్పు పొందారు.విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బోసాని బాలరాజు, ప్రధానోపాధ్యాయురాలు బోసాని అనూష గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ లను అందించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు పొందిన చిన్నారులను అభినందించారు.

# 22-4-2025 నాడు పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారి పర్యటన వివరాలు.

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఉదయం 10:00 గంటలకు గుండాల మండలం లింగగూడెం పంచాయితీ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనుల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు గుండాల మండల కేంద్రం లో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు మరియు అభిమానులు సకాలంలో హాజరు కాగలరు

ఇట్లు

=========================

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

మణుగూరు



# మెగా జాబ్ మేళాలను ప్రారంభించినడిప్యూటీ సీఎం

**ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు**





మధిర నియోజకవర్గంలో నిర్వహించిన జాబ్ మేళలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు..కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో ఆ కొద్దిమందికే ఉద్యోగాలు దొరికాయి గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులు, ఉద్యోగులు ఫలితాలు సాధించలేకపోయారు ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పన ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు 3 ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు 5,000 మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం మధిర జాబ్ మేళా ద్వారా 5,000 మందికి ఒకేరోజు ఉపాధి యువత రాష్ట్ర వనరులు, వారు రాష్ట్ర భవిష్యత్తుకు, జీడీపీ పెరుగుదలకు, కుటుంబానికి, సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడాలి ప్రతి ఆలోచన మంచిది అయితే మంచి ఫలితాలు సాధిస్తారు.. యువత మత్తు పదార్థాలు సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉండాలి, చివరి దశలో తల్లిదండ్రులు బాధపడకుండా చూసుకోవాలికోరి కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రంలో ఆ కొద్దిమంది రాజకీయ నాయకులకే ఉద్యోగాలు వచ్చాయి తప్ప గత పది సంవత్సరాల్లో రాష్ట్రంలోని నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు ఫలితాలు సాధించలేకపోయారని అన్నారు. మధిర మండల కేంద్రంలో నిర్వహించిన భారీ జాబ్ మేళాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రధాన ధ్యేయమని సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ ఒక నిర్ణయం తీసుకుంది అన్నారు. ఆ మేరకు రాష్ట్రంలో మూడు అంచెల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామని వివరించారు. మొదట పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. మొదటి సంవత్సరంలోనే 56వేల ఉద్యోగాలు భర్తీ చేశాం, మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని తెలిపారు. రెండో దశలో ప్రపంచవ్యాప్తంగా గ్లోబలైజేషన్లో భాగంగా వచ్చిన మార్పుల మేరకు బహుళ జాతి సంస్థలకు రాష్ట్రంలో వనరులు ఏర్పాటు చేసి ఆ సంస్థల ద్వారా రాష్ట్రంలోని లక్షలాది యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయం అన్నారు. బహుళ జాతి సంస్థలను ఆకర్షించి పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దావోస్ లో పర్యటించి 1.80 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకున్నారని వివరించారు. ప్రస్తుతం సీఎం జపాన్ పర్యటనలో ఉన్నారని రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడము, పెట్టుబడులను ఆకర్షించడం ఈ పర్యటనలో భాగము అన్నారు. మూడవ దశలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు 9,000 కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చామని, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న ఎంపికైన వారందరికీ రాష్ట్రవ్యాప్తంగా సాంక్షన్ లెటర్లు పంపిణీ చేస్తామని వివరించారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయించాం అన్నారు.భారతదేశం పారిశ్రామిక విప్లవాన్ని అందుకోలేకపోయింది, ఐటీ విప్లవాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదులుకోవద్దని దూర దృష్టితో నాటి ప్రధాని రాజీవ్ గాంధీ దేశంలో %త% విప్లవానికి నాంది పలికారని తెలిపారు. వారి ఆలోచనల మేరకే హైదరాబాదులో నాటి కాంగ్రెస్ సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి హైటెక్ సిటీకి పునాదులు వేశారని గుర్తు చేశారు. 5 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించేలా మరో నాలెడ్జి సిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. చదువు పూర్తి చేసుకున్నవారు ఖాళీగా ఉండకుండా, సొంత ఆదాయంతో ముందడుగు వేసేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయి అన్నారు. ఇక్కడ ఉద్యోగం పొందిన వారు అక్కడే ఆగిపోకుండా ఇది మొదటి మెట్టుగా భావించి వచ్చిన జీతంతో నిరుద్యోగులు జీవితంలో పెట్టుకున్న గొప్ప లక్ష్యాలను సాధించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. మధిరలో జాబ్ మేళా ద్వారా ఒకే రోజు 5,000 మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. యువత ఈ రాష్ట్రానికి గొప్ప వనరు, రాష్ట్ర జిడిపి పెరుగుదలకు, కుటుంబానికి, సమాజానికి వారు పెద్ద ఎత్తున ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఖాళీగా ఉండే యువత విద్రోహశక్తులు, మత్తు పదార్థాలకు బానిస అయ్యే అవకాశం ఉంటుంది, చివరి వయసులో తల్లిదండ్రులు బాధపడకుండా చూసుకోవాలి. యువత సన్మార్గంలో నడిచేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయి అన్నారు. ప్రతి ఆలోచన మంచిది అయితే ఫలితాలు బాగా ఉంటాయి అన్నారు. టెక్నికల్ స్కిల్స్ లేక ఉద్యోగాలు పొందలేకపోయిన వారికోసం రాష్ట్రంలోని 65 ఐటిఐ కళాశాలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలని ఆలోచనతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 60 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి ఒకేసారి 11, 600 కోట్లు కేటాయించాం అన్నారు. ఈ స్కూల్స్ ద్వారా నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుంది అని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో విద్యారంగానికి ఒకేసారి ఇంత పెద్ద మొత్తం లో ఏనాడు నిధుల కేటాయింపు జరగలేదన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను అప్గ్రేడ్ చేసి అన్ని వసతులు కల్పిస్తాం అన్నారు.



## రైల్వే డిఆర్ఎం ని కలిసిన వివిధ పార్టీల నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర రైల్వే స్టేషన్ కు స్టేషన్ ఇరువైపులా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించుటకొరకు విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ నిడమానూరి వంశీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ నాయకులు మునుగోటి వెంకటేశ్వర్లు కర్నాటి రామారావు సిపిఎం మండల, పట్టణ కార్యదర్శులు మంద సైదులు పడకంటి మురళి తదితరులు రైల్వే ఉన్నతాధికారులనుకలసి మధిరలో ఆర్ యూ బి నిర్మించే వరకు రైల్వే గేటుదగ్గర నడకదారిని కొనసాగించాలని అలాగే మధిరలో గతంలో ఆగిన గౌతమి సింహపురి రైళ్లను తిరిగి ఆపాలని మధిర ప్రజల దశబ్దాలుగా అడుగుతున్న నావాజీవన్ లక్నో రైళ్లు మధిర రైల్వే స్టేషన్ లో ఆగేవిధంగా చూడాలని రైల్వే ఉన్నతధికారులకు మెమోరాండం సమర్పించినారు.

## అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



తేదీ :30/4/25,గట్టుపల్ మండల కేంద్రంలోని ఎస్ వి ఎల్ ఫంక్షన్ హాల్లో జరిగే అమరుల సమస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో అమరవీరుల సంస్మరణ సభ జయప్రదం చేయాలని కోరుతూ సన్నాహక సమావేశం టి. గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దున్నే వాడికి భూమి కావాలని, వెట్టిచాకిరి విముక్తి కోసం ఎర్రజెండాలను ఎత్తుకొని వేలాదిమంది కమ్యూనిస్టు కార్యకర్తలు తమ ప్రాణాలు అర్పించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న మునుగోడు ప్రాంత సిపిఎం నాయకులు కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రజా ఉద్యమాలలో అగ్రభాగాన ఉండి అమరులు లైనారని ఆయన అన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి విరుద్ధంగా రైతులకు నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలు, కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేస్తున్నదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై వంట గ్యాస్ ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు, వంట నూనెలు, నిత్యవసర సరుకుల ధరలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన ఫర్టిలైజర్ ఎరువులు, పురుగుల మందు ధరలు అన్ని రకాల విత్తనాల ధరలు పెంచి పేద ప్రజలపై విపరీతమైన భారం మోగుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు జరపాలని ప్రజలకు నష్టం కలిగించే విధానాలను ఎండగడుతూ అమరవీరుల ఆశయాల కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని రైతులకు, ప్రజలకు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈనెల 30న గట్టుపల్ మండల కేంద్రంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని, పార్టీ కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు అమరవీరుల కుటుంబాలు కుటుంబ సమేతంగా హాజరుకావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, సిపిఎం సీనియర్ నాయకులు టి. గోపాల్ రెడ్డి, సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం గట్టుపల మండల కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్, , కర్నాటి సుధాకర్, అచ్చిన శ్రీనివాస్, మునుగోడు మండల కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి, వల్లూరి శ్రీశైలం, టేకుమెట్ల కృష్ణ, యాదగిరి, నరసింహ, బండారు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని పెన్షన్ దారులకు శుభవార్త

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని పెన్షన్ దారులకు శుభవార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక భద్రత పెన్షన్ పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, హెచ్ఐవి బాధితులు, నేతన్నలు నెలవారి పెన్షన్ ను అందుకుంటున్నారు. అయితే గత ఐదు సంవత్సరాలలో 2.24 లక్షల మంది పెన్షన్ దారులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్టు సెర్ప్ గుర్తించింది.ఇక వలస వెళ్లిన వారు వరుసగా మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోకపోవడంతో వారి పేర్లను పెన్షన్ లబ్ధిదారుల జాబితా నుండి తొలగించింది. అయితే ఎవరైతే తిరిగి తమ సొంత ఊరికి వచ్చి ఉంటారో మళ్ళీ వాళ్లకు పెన్షన్ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇక ఇది వలస వెళ్లడం వల్ల పెన్షన్ కోల్పోయిన వారికి కాస్త ఊరట కలిగిస్తుంది.చాలామంది పెన్షన్ లబ్ధిదారులు మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోకపోవడంతో లబ్ధిదారుల జాబితా నుంచి తమ పేరు తొలగించారని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పెన్షన్ కోసం పడరాని పాట్లు పడుతూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. అయితే ఈ మేరకు వీరి ఇబ్బందిని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం మళ్లీ వీరికి మే 1వ తేదీ నుంచి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక స్థిరత్వాన్ని, వృద్ధులు, వికలాంగులకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించడం కోసం తీసుకువచ్చిన ఈ పెన్షన్ విధానం రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో వృద్ధుల, వికలాంగుల జీవితానికి బాసటనిస్తోంది. అటువంటి పెన్షన్ పథకంలో లబ్ధిని కోల్పోయిన వారు తిరిగి తమకు ప్రయోజనం చేకూరాలంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకుంటే మే నెలనెలలో పెన్షన్ పొందే వీలు కలుగుతుందని అధికారులు చెబుతున్నారు.

## కబ్జాకు గురవుతున్నఈత వనమును పరిరక్షించాలి.

ప్రజా (గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): చండూర్



తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ కబ్జాకు గురవుతున్న ఈత వనమును పరిరక్షించాలని, ఈత వనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలనితెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో ఉన్న ఈత వనమును కబ్జాకు గురి కాకుండా పరిరక్షించాలని కోరుతూ కల్లుగీత కార్మికులు ఈత వనం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈత వనం ఉన్న భూమి ప్రభుత్వ బంజరాయి భూమి అయినప్పటికీ గీత కార్మికులకు ఖర్జూర ఈత వనం పెంచడానికి జరిగిందని, ఈత వనం పెంచడానికి ఎక్సైజ్ శాఖకు, గతంలో జిల్లా,మండల రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, ఇప్పటికైనా ఆక్రమణకు గురికాకుండా ఈ భూమినికాపాడాలని, ఖర్జూర ఈత వనమును పెంచడానికి గీత కార్మిక సహకార సంఘానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన అన్నారు..గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా ఈత వనంలో ఉన్న కంపచెట్లను తొలగిస్తున్నారని, ఎవరైనా పర్మిషన్ తీసుకొని కంప చెట్లను తొలగించడంతోపాటు ఈత వనంలో ఉన్న కంపమొద్దులను తొలగించే విధంగా చొరవ తీసుకొని ఈత వనం ను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈత వనంలో ఉన్న కంప చెట్లు విపరీతంగా పేరిగాయని, వాటిని తొలగించాలని ఆయన అన్నారు. ఈత వనం ఉన్న భూమిలో కొందరు మా భూమి అని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి ఈత వనం ఉన్న భూమిని కాపాడాలని గీత కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ గ్రామంలో సుమారుగా 40 మంది గీత కార్మికులు గీత వృత్తిని నమ్ముకొని జీవనోపాధి కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్దార్ సర్వాయ పాపన్న నేడు సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని, భారత రాజ్యాంగంలో చెప్పినట్లుగా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కై ఉద్యమించాలని ఆయన అన్నారు. 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లు గీతకార్మిక సంఘం గ్రామ శాఖఅధ్యక్షులు బుర్కల అంజయ్య గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు బండమీది వెంకటయ్య, బోడిగే నగేష్ గౌడ్, యాదయ్య గౌడ్, శంకర్ గౌడ్, బురకల శేఖర్, రాజ్ కుమార్, సైదులు గౌడ్, స్వామి, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.



## మిర్చి రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే...

ప్రభుత్వం ఆదుకోవాలన్న ఎమ్మెల్యే విజయుడు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం మానవపాడు ఆరుగాలం కష్టపడి పండించిన మిరప పంటను రైతులు కల్లాలలో ఆరబెట్టారు. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి కల్లాలలో ఆరబెట్టిన మిరప పంట తడిసి ముద్దయిపోయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు మానవపాడు గ్రామానికి చేరుకుని రైతులను పరామర్శించి మిర్చి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గం లోని మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకుని వారికి నష్టపరిహారంతో పాటుగా మిర్చి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలంపూర్ నియోజకవర్గం రైతుల సమస్యలను వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానని ఎమ్మెల్యే రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌సవరణబిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి-సరితమ్మ

నిరసన శాంతియుత ర్యాలీలో పాల్గొని ముస్లింలతో కలిసి జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన...
– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21( ప్రజా గొంతుక):



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసహంరించుకోవాలని సోమవారం గద్వాల పట్టణంలో వక్ఫ్ బోర్డు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి జెండాలతో నిరసన శాంతియుత ర్యాలీ చేపట్టారు. ధరూర్ మెట్ లోని దర్గా నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలి కొనసాగిన ముస్లింలు చేపట్టిన ఈ ర్యాలీకి జెడ్పీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్‌కేశవ్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి మద్దతు పలికారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లుకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముస్లింల పక్షన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ సరితా తిరుపతయ్య అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చెందిన ఆస్తులను దోచుకునేందుకు కొత్త చట్టాలను తీసుకువచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిని యావత్ జాతిపై దాడిగా గుర్తించి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రశాంతమైన దేశంలో మతం పేరిట విభజన రాజకీయాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు భిన్నత్వంలో ఏకత్వం అంటూ అందరూ బాగుండాలని ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తమ స్వార్ధ రాజకీయాల కోసం బిజెపి పార్టీ కేంద్రంలో నల్ల చట్టాలను తెచ్చి రాజ్యాంగాన్నిఅవమానపరుస్తున్నారని వక్ఫ్ సువర్ణ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఇషాక్,అడ్వకేట్ షఫీవుల్లా,గట్టు గౌస్, మాబాషా, మాజీ కౌన్సిలర్లు భాస్కర్ యాదవ్,కోటేష్, మహేష్, జనార్ధన్ రెడ్డి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,డి.ఆర్.శ్రీధర్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,పాతపాలెం ఆనంద్ గౌడ్,జమ్మిచేడు తిమోతి, సమివుల్లా,కౌసర్ బేగ్,వెంకట్రాములు, రహీం,కుమ్మరి నారాయణ, ఇక్బాల్,బిల్డర్ రామకృష్ణ,జమిల్, తదితరులు ఉన్నారు..

## నత్త నడక నడుస్తున్న సర్వీస్ రోడ్డు పనులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న నత్తనడకన నడుస్తున్న సర్వీసు రోడ్లు గురించి తనిఖీ చేయడం జరిగింది. ఈ యొక్క సర్వీస్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమై నేటికి సుమారుగా ఒక సంవత్సర కాలం గడుస్తున్న నేటికీ అసంపూర్తిగా మిగిలిపోవడంతో ప్రజలు మరియు షాపుల యజమానులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా నిర్మాణ యంత్రాలను సర్వీసు రోడ్డు పై నిలిపివేయడంతో వాహనదారులు వ్యాపారులు అసౌకర్యానికి గురైతున్నారు. కావున చౌటుప్పల ఆర్డీవో కు భారతీయ జనతా పార్టీ తరపున వినతి పత్రం ఇచ్చి ఈ యొక్క రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయించాలని వేడుకోవడం జరిగింది. మరియు చౌటుప్పల్ బస్టాండ్ లోపల మహిళలు మరియు పురుషుల మరుగుదొడ్లు కు తాళాలు వేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు ఏరుకుంటున్నారు. కావున నల్లగొండ డిపో మేనేజర్ ను కలిసి ఈ యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. మరియు చౌటుప్పల పట్టణంలో ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య ఉన్నదని పట్టణంలో రోడ్లు విస్తరణ పనులు జరుగుచున్నందున వాహనదారులకు పార్కింగ్ సమస్య ఏర్పడి వాహనాలను నిలుపుదల స్థలం లేక రోడ్లమీద పార్కింగ్ చేసినచో ట్రాఫిక్ పోలీసుల చాలావ్ ల రూపములో వాహనదారుల తాట తీస్తున్నారు. కనుక ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలిసి రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున చౌటుప్పల్ పట్టణంలో వాహనదారుల చాలాన్ ల రూపంలో ఇబ్బంది పెట్టవద్దని మరియు హెల్మెట్ లోకల్ వారికి మినహాయింపు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి భత్తుల జంగయ్య గౌడ్ ఉడుగు వెంకటేశం గౌడ్ సురేఖ యాదయ్య గౌడ్ కడారి ఐలయ్య నల్లంకి పాండు బడుగు కృష్ణ రాజాపేట అశోక్ బుడ్డ సురేష్ ఉష్కాగుల నాగరాజు దిండు భాస్కర్ పబ్బు వంశీ గట్టు మొగులయ్య తోకల సాయికుమార్ వెంకట్రెడ్డి పబ్బతి శేఖర్ గౌడ్, కొండూరు దుర్గయ్య ఉదరి రంగయ్య ఇట్టికల దామోదర్ రెడ్డి గుండెబోయిన వేణు యాదవ్ గణేష్ ఉడుగు శ్రీశైలం గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కు వినతి పత్రం...

వివిధ గ్రామాల రైతులు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా గొంతుక ):

సుల్తానాపురం,ర్యాలంపాడ్,జిల్లెలపాడు గ్రామాల రైతులు-నేడు సుల్తానా పురం,ర్యాలంపాడు మరియు జిల్లెలపాడు గ్రామాల రైతులు కేసి కెనాల్ క్రింద శ్రీశైలం నీటిమునక పొలములో పండించిన వరిదాన్యంను ఐకెపి సెంటర్ ద్వారా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కు పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి,లను చౌటుప్పల్ మండల విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ ఆధ్వర్యంలో జోనల్ అధ్యక్షులు బొమ్మడి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య , గౌరవాధ్యక్షులు గంగాపురం సత్యనారాయణ,నిమ్మల యాదగిరి,సాతిరి శ్రీధర్, మండల ఉపాధ్యక్షులు మైలారం రాజు,మండల ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాద్,గట్టు మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన పదవులు చేపట్టడం పట్ల చైర్మన్,వైస్ చైర్మన్ లకుశుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సత్కరించి,జ్ఞాపికను అందజేశారు. వీరు ప్రజలకు మరింత సేవ చేయడానికి భవిష్యత్తులో ఇంకా గొప్ప గొప్ప పదవులు పొందాలని గ్రామీణ వైద్యులు కోరారు.

## కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ని కలిసిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట




నర్సంపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికై మరింత కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చూపాలని పలు సూచనలు చేసిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బీజేవైఎం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్ పాల్గొన్నారు

## భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా గొంతుక):



భూ భారతి చట్టం రైతులకు చుట్టంలా సకల సమస్యలకు పరిష్కార వేదికగా ఉంటుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. సోమవారం ఆలంపూర్ లోని బి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో అలంపూర్ శాసన సభ్యులు విజయుడు,జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తో కలిసి పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పలువురి అనుమానాలు,సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లిమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. రైతుల పక్షపాతిగా,వారి సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్య మంత్రి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా చాలా ఇబ్బందులు అనుభవించారని, కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగారని, అధికారులు కూడా నిస్సహాలుగా ఉండి పోయారని అన్నారు. ఈ దుస్థితిని మారుస్తూ, పేద రైతుల కన్నీళ్లను తుడిచే ఉద్దేశంతో డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు భూభారతి చట్టాన్ని ప్రారంభిం చామన్నారు. గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వం అన్ని కోణాలలో, మేధోమథనం చేసిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రతి వారం కలెక్టర్,తహసీల్దార్ సహా సంబంధిత అధికారులతో సమీక్షలు జరిపి భూ సమస్యలపరిష్కారంపై స్వయంగా పర్యవేక్షణ చేస్తానని ఎంపీ తెలిపారు. గత ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేశారని,వారు చేసిన భాకీలకు అసలు,వడ్డీలు కడుతూనే.. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. రైతులు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని,రైతు భరోసా ఇస్తున్నామని,సన్నాలకు రూ. 500 బోనస్,ఇందిరమ్మ ఇండ్లు,రూ. 500 సిలిండర్ రాయితీ,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,40 శాతం మెస్ చార్జీలు పెంపు, సమీకృత గురుకుల పాఠశాలలు, రేషన్ షాపు ద్వారా పేదలకు సన్న బియ్యం,పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ,రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు,ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఈ విధంగా ప్రభుత్వం రైతుల, పేదల, మహిళల,యువత కోసమే కట్టుబడి పనిచేస్తోందని,ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల భూమి వివాదాలను పరిష్కరించి, భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతమవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని,భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకముందు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఆలంపూర్‌లో జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంపూర్ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు భూ భారతి చట్టంపై అవగాహన పెంపొందిం చుకొని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాసరావు, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప,అలంపూర్ తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రజతోత్సవ సభన భూతో నా భవిష్యత్

-కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

తెలంగాణ ప్రజలే కాదు ప్రపంచంలో ఉన్న తెలంగాణ అభిమానులు,తెలుగు ప్రజలు కూడా సభ గురించి ఎంతో సంతోషంగా ఎదురుచూస్తున్నారని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించేటటువంటి ఈ రజతోత్సవ సభను తెలంగాణ ప్రజలు మాత్రం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద దండయాత్ర సభ అని అనుకుంటా ఉన్నారని అన్నారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీ మెడలు వంచడానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలివచ్చే విధంగా సమాయత్తమవుతున్నారు.అన్ని రకాలుగా ఏర్పాట్లు ఈ సభా ప్రాంగణంలో చక చక జరుగుతున్నాయి.సభకు సంబంధించినటువంటి పార్కింగ్ వ్యవస్థ ఆరోగ్య సంబంధమైనటువంటి అంశాలు అన్నీ కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటూ ఈ సభను విజయవంతం చేసే విధంగా సుమారు 15 లక్షల జనాభా వరకు ఈ సభకు తరలి వస్తారని అంచనా ఉంది కాబట్టి ఈ సభను విజయవంతం చేసి తెలంగాణ ప్రజల్లో మరో చైతన్యాన్ని నింపుతామని స్పష్టం చేశారు.



# . 25 మంది విద్యార్థులకు గాను 24 మంది విద్యార్థులు గురుకుల సీట్లు సంపాదించిన...

శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్ మల్దకల్, ప్రిన్సిపల్ శ్వేతా రాణి డైరెక్టర్ రాజశేఖర్ లకు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్ 25 మందికి విద్యార్థులకు గాను 24 మంది విద్యార్థులు సీట్లు సంపాదించిన శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్ విద్యార్థులు మరియు వాళ్ళ తల్లిదం డ్రులు స్కూల్ యాజమాన్యం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# బహిరంగ సభను విజయవంతం చేయాలి

మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

ఈ నెల 27 న ఎల్కతూర్తి లో నిర్వహిస్తున్న పార్టి బహిరంగ సభను విజయవంతం చేయాలనీ మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట రూరల్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ,రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ మోతే జై పాల్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,క్లస్టర్ ఇన్చార్జి లు మోతే పద్మ నాభ రెడ్డి,మంచిక నర్సయ్య,మోటురీ రవి,కోడారి రవి,తాల్లపెల్లి రాం ప్రసాద్,కట్ల సుదర్శన్ రెడ్డి,బండారి రమేష్,మాజీ కో ఆప్షన్ మెంబర్ చాంద్ పాషా,కందుల రాజీ రెడ్డి,మండల ఉప అధ్యక్షులు అల్లి రవి,మంచిక రాజు,వళ్ళల కర్ణకార్ తదితరులు ఉన్నారు.

# బల్మూర్‌లో నేడు తెలంగాణ భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / అచ్చంపేట :-



రైతుల భూమి హక్కులను పరిరక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ భూ భారతి చట్టం %-% 2025పై అవగాహన కల్పించేందుకు, మంగళవారం ఉదయం 11:00 గంటలకు బల్మూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. వంశీ కృష్ణ ఆదేశాల మేరకు జరుగనుంది. బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి ఈ సమావేశాన్ని పర్యవేక్షించనున్నారు.ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామం నుండి కనీసం 10 మంది ముఖ్య రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. చట్టం ద్వారా రైతులకు కలిగే లాభాలు, భూ హక్కుల రక్షణపై స్పష్టమైన అవగాహన కల్పించడం.



# శిధిలావస్థకు చేరుకున్న చిన్న కొండూరు ప్రాథమిక పాఠశాల

సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చిన్న కొండూరు ప్రాథమిక పాఠశాల శిధిలావస్థకు చేరింది. ఈ భవనంలో విద్యార్థులు చదువుకోవాలన్న చాలా ఇబ్బంది పడుతున్నారు.సిపిఎం పార్టీగా అనేకమార్లు మరియుఉపాధ్యాయులు కూడా అనేక సందర్భాలలో ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ అన్నారు.వారు మాట్లాడుతూ అదికారులకు లెటర్ పెట్టడం జరిగిందని ఈ పాఠశాల సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మాణం చేయడం జరిగింది కానీ ఇప్పటికీ విద్యార్థులు అందులోనే చదువుకుంటూ అంగన్వాడి స్కూల్ కూడా ఇందులోనే ఉన్నది విద్యార్థులు గదులలో ఉంటున్నారు భవనాన్ని పూర్తిగా కూల్చి వెంటనే నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలి విద్యార్థులకు ఆట స్థలం కూడా లేదు ప్రభుత్వం వెంటనే ఆటస్థలం ఏర్పాటు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





# ధరణి కంటే అత్యంత ఉత్తమ మైన పోర్టల్ భూ భారతి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (పాపన్నపేట ఏప్రిల్ 21)

సోమ వారం పాపన్న పేట మండలం మల్లంపేట గ్రామంలో రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్, సతీష్ సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారుముందుగా భూభారతి చట్టం లోని ప్రభుత్వ మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళా ప్రదర్శనలు ప్రదర్శన నిర్వహించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూభూ భారతి.. చారిత్రాత్మక చట్టంలిఅని నూతన భూ భారతి చట్టంతో భూమికి భూధార్ కార్డు జారీచేయ నున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.భూ సమస్య లను పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందిస్తుందని తెలిపారు సాధాబైనామ దరఖాస్తు లను పరిష్కరించడానికి భూ భారతి ద్వారా మంచి అవకాశం వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ పరిపాలన అధికారి వస్తారని , భూ భారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఏర్పడిందని.. ఇలా రెవెన్యూ వ్యవస్థ ను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోందన్నారుఅవగాహన సదస్సు లో రైతులు తెలియజేసే సలహాలు, సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవలన్నారుఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు

# చేతిరాళ్ల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేసిన...

-గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో శ్రీశ్రీశ్రీ దిగంబర స్వామీ జాతర సందర్భంగా నిర్వహించిన అంతర్ రాష్ట్ర చేతి రాళ్ళ పోటీల్లో గెలుపొందిన వారు మొదటి బహుమతి నరసింహులు (8000/-), రెండవ బహుమతి నాగన్ దొడ్డి ప్రతాప్ (6,000/-), మూడవ బహుమతి రామ్ (4000/-), నాలుగో బహుమతి మేడికొండ రాజు (2,000/-), ఐదవ బహుమతి గట్టు అంజి (1,000/-) రూపాయలను పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో బాసు గోపాల్, బాసు నరసింహులు,గుడిసె నాగేష్,బాసు జగదీష్,గుడిసెనరసింహులు,హనుమంతు,జంగమయ్యగాలా నరసింహులు, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిస్టిక్ జోన్ చైర్ పర్సన్ గా ఎన్నికైన పోలోజు శ్రీనివాస్ చారి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



లయన్ ఇంటర్నేషనల్ 320ఈ డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా చౌటుప్పల్ విద్యానగర్ కు చెందిన పోలోజు శ్రీనివాసాచారి ఎన్నికయ్యారు. నల్గొండలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో లయన్స్ జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల ఈ ఎన్నికను ప్రకటించారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ లో 2015 లో శ్రీనివాస చారి సభ్యుడిగా చేరారు. ఇప్పటివరకు లైన్స్ క్లబ్ కోశాధికారిగా కార్యదర్శిగా,అధ్యక్షుడిగా పదవులు నిర్వహించారు.లయన్స్ డిసి మెంబర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ సాంస్కృతిక కార్యదర్శిగా,శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం డైరెక్టర్ గా, శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రధాన కార్యదర్శి గా ఎన్నికై వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.చౌటుప్పల్ ప్రాంతంలో "దేవి కేబుల్" నిర్వహిస్తూ కేబుల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఇంటర్నేషనల్ డిస్టిక్ జోన్ చైర్ పర్సన్ గా తనను ఎన్నిక చేసినందుకు డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాలకు,లయన్స్ సభ్యులందరికీ పోలోజు శ్రీనివాసాచారి కృతజ్ఞతలు తెలిపారు.

# .బలిగేర గ్రామంలో నిన్న పడిన వర్షానికి నీరు ఆగడం వలన వీధి ప్రజలకు ఇబ్బందులు...

బల్గేరా గ్రామంలో ఎస్సీ కాలనీలో,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని బలిగెర గ్రామంలో నిన్న పడిన వర్షానికి గ్రామంలో ఎస్సీ కాలనీలో పోయే దారికి నీరు ఆగి ఉన్నది, ఈ నీరు ఆగి ఉన్న గుంతకు కనీసం మట్టి మరమ్మ తులు కూడా చేయడం లేదు అని గ్రామ ప్రజలు అంటున్నారు. అలాగే గ్రామ కార్మికులు కూడా నీరు ఆగిన గుంతను చూసి చూడనట్టు వెళుతున్నారు. వెంటనే ఆగిన నీరు దగ్గర మారం వేయాలని సంబంధించిన అధికారులకను గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# పదవీ విరమణ ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

నేలంటి నాగమణి, స్కూల్ అసిస్టెంట్ - సోషల్,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల - బంగారిగడ్డ, చౌటుప్పల్ మండలం నుండి సోమవారం రొజున ఉద్యోగ విరమణ సన్మానం ను వారి సహా ఉపాధ్యాయుల నుండి ఘనంగా పొందడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజి మారయ్య, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శ్రీదేవి, భద్రమ్మ,రమాదేవి,జానకి, వసంత,రమణి, పార్వతమ్మ,వేణు,రామ్మూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కర్నే శివ కుమార్,మండల విద్యాధికారి గురువారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
మంగళవారం 22 ఏప్రిల్ 2025

# మాజీఎమ్మెల్యేపద్మాదేవేందర్ రెడ్డి నీ బెదిరింపులకు భయపడే రక్తం మైనంపల్లి కుటుంబంలో లేదు.

మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పడిగే స్వరూప
ప్రజాగొంతుక (మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 ఏప్రిల్ )



నీ బండారం బయటపెడతా ,! గతంలో హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో కేవలం సింగిల్ బెడ్రూంలో ఉండి అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ పక్కన డిడి కాలనీలో నీ జీవితం ప్రారంభించి మెదక్ అమాయక ప్రజలను ఆసరా చేసుకుని పది సంవత్సరాలు అధికారంలో ఉండి అవినీతి అక్రమాలకు పాల్పడి నేడు నీతులు చెప్పడం నీ అవివేకానికి నిదర్శనం. గతంలో ఎంతో మందిపై నీ భర్త దేవేందర్ రెడ్డి కేసులు పెట్టలేదా గుర్తుపెట్టుకో? మొన్న ఎమ్మెల్యేగా బి ఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికల నామినేషన్ పత్రాలలో నీవు చూపించిన అక్రమ సంపాదన వెలుగులోకి తీసుకువచ్చి ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసి నిన్ను జైలుకు పంపడం ఖాయం తస్మా జాగ్రత్త ! డైరీ పేరు మీద 400 మంది వద్ద నుండి లక్ష రూపాయల చొప్పున అక్రమంగా వసూలు చేసి అమాయక నీ కార్యకర్తలను మోసం చేసి ఆ డబ్బుతో పెట్టుబడి పెట్టి దోచుకొని అవినీతికి పాల్పడ్డావు. కోనాపూర్ సొసైటీలో నీ భర్త చేసిన అవినీతి గుర్తుకు రాలేదా. మెదక్ పట్టణంలో దళితల వద్ద నుండి ప్రభుత్వ భూములు గుంజుకొని ల్యాండ్ పుల్లింగ్ పేరుపై నేటికీ వారికి ఇచ్చిన దాఖలాలు లేవు. మెదక్ లోని ప్రభుత్వ భూమి నీ సొత్తుల కుల సంఘాలకు తప్పుడు పత్రాలు ఇచ్చి మోసం చేసిన సంఘటనలు మర్చిపోయావా ! ఇకనుండి నీ అవినీతి అక్రమాలపై నిత్యం పోరాటం చేసి జైలుకు పంపుతా. ! నాపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తే భయపడే రక్తం మైనంపల్లి వంశంలో లేదు. నీ అంతం ప్రారంభం మొదలైంది. నీ నీ సొంత గ్రామమైన కోనాపూర్ లో 600 మంది రైతులను మోసం చేసిన విషయం మర్చిపోయారా ! నీ భర్త దేవేందర్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావుకు బినామీగా అండగా ఉండి ఆస్తులు అక్రమంగా కూడబెట్టుకోలేదా వాటిని సైతం వెలుగులోకి తీసుకు వస్తా.! మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పడిగే స్వరూప.

# అమరజీవి పోలేపల్లి లక్ష్మయ్య గారి సేవలు మరువలేనివి

ఎం సి పి ఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట




నెక్కొండ మండలం రెడ్ల వాడ గ్రామంలో ఎం సి పి ఐ (యు)మండల కమిటీ సభ్యులు మేకల యాదగిరి అధ్యక్షతన జరిగిన అమరుడు పోలేపల్లి లక్ష్మయ్య సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి హాజరై మాట్లాడుతూ... అమరజీవి పోలేపల్లి లక్ష్మయ్య తన కులవృత్తి అయిన మంగళపల్లిని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే కామ్రేడ్ లక్ష్మి ఆనాటి వ్యక్తి చాకిరికి వ్యతిరేకంగా గడీలలో బానిసత్వానికి వ్యతిరేకంగా గడీల దొరల బండ్ల ముందు పరిగెత్తే ఆచారానికి వ్యతిరేకంగా 1975 సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దున్నేవాడికే భూమి కావాలనే నినాదంతో కూడు గూడు గుడ్డ ప్రతి ఒక్కరికి కావాలని ఆనాటి కమ్యూనిస్టు పార్టీ నాయకుడు పేద ప్రజల ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి నర్సంపేట మాజీ శాసనసభ్యులు అమరజీవి మద్ది కాయల ఓంకార్ గారి ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీలో చేరి ఎన్నో పోరాటాలను నిర్వహించారు లక్ష్మయ్య వారు పేద ప్రజల కోసం అహర్నిశలు పరితపించి ప్రజా ఉద్యమాలు నిర్వర్తించి అనారోగ్యంతో వృద్ధాప్యంలో అసువులు బాసిన వారి సేవలు వృధా కావని, అనేక ఉద్యమాలు నిర్వర్తించి బలహీన వర్గాలకు భూములు పంచిన చరిత్ర లక్ష్మయ్య గారిదని వారి సేవలను కొనియాడారు. ఎర్ర జెండా నీడలో లక్ష్మయ్య గారు చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం అవినీతికి వ్యతిరేకంగా సమాజంలోని అనేక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోలేపల్లి లక్ష్మయ్య రెడ్ల వాడ గ్రామ అభివృద్ధిలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అమరుల త్యాగాలు వృధా కావని అందుకు పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు కంకణ బద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వరంగల్ జిల్లా ప్రజానాట్యమండలి కళాకారుల ఆటపాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకత్వం గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్,మంద రవి, కన్నం వెంకన్న, నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్త కొండ రాజమౌళి, గాజుల వెంకటయ్య, ఎం. డి.అల్లి సాహెబ్, మాశుక్, ఇస్మాయిల్ మరియు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో రత్ననగర్ బేడ బుడగ జంగాల కాలనీలో కొత్తగా ఎన్నికైనటువంటి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ నీ మాజీ వార్డు సభ్యులు శ్రీ సీతారామ దేవస్థానం మాజీ ధర్మకర్త బేడ బుడగ జంగాల మునుగోడు అధ్యక్షుడు పస్తం గంగా రాములు మునుగోడు ప్రధాన కార్యదర్శి మాదని గోపాలు మండల అధ్యక్షుడు తురుపాటి శంకరయ్య శ్రీ సీతారామ దేవస్థాన ధర్మకర్త తురుపాటి నరసింహ కొత్తగా ఎన్నికైనమేంటి వ్యవసాయ మార్కెట్ కమిటీని బేడ బుడగ జంగాల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ ఎస్సీ రిజర్వేషన్ను అమలుపరిచిన వ్యక్తి ప్రియతమ నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి బేడ బుడగ జంగాల ఉప కులాల తరఫున వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పస్తం యాదయ్య పస్తం కృష్ణ మాదని ఎల్లప్ప పస్తం రాంబాబు తూర్పాటి దశరథ తురపాటి పెంటయ్య తురుపాటి నరసింహ పస్తం శ్రీను తురపాటి నరసింహ పస్తం కుమార్ తురుపాటి గోపి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ ఇంజనీర్ కు రావాల్సిన వేతనం ఇప్పించిన కార్మిక నేత రవీ సింగ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇండస్ట్రీ ఏరియాలో “అరుణ్ ప్రాజెక్ట్ మార్క్ ఇంజనీరింగ్ కుత్బుల్లాపూర్ ప్రగతి నగర దగ్గర ఉన్న కంపెనీ లో కొన్ని సంవత్సరాలనుండి సివిల్ ఇంజనీరింగ్ గా పని చేస్తున్న ఎస్.వి. రామ్మోహన్ రావు.అరుణ్ ప్రాజెక్ట్ మార్క్ ఇంజనీరింగ్ ప్రాజెక్టులో పని చేస్తున్నారు. కొన్ని అనివార్య కారణాల వలన ఎస్వి రామ్మోహన్ రావు కు రావలసిన వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ... 2024 గత సంవత్సరం నుంచి ఏదో ఒక సాకు చెబుతూ నిర్లక్ష్యం చేస్తూ అరుణ్ ప్రాజెక్ట్ మార్క్ ఇంజనీరింగ్, మేనేజర్ లు పంపించేవారు.అతనికి 2024 గత సంవత్సరం జనవరి నెల 80,000/- రూపాయలు రావాల్సి ఉండగా ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన సివిల్ ఇంజనీరింగ్ ఎస్ వి. రామ్మోహన్ రావు తమకు తెలిసిన తోటి మిత్రుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి సింగ్. హుటాహుటిన “అరుణ్ ప్రాజెక్ట్ మార్క్ ఇంజనీరింగ్ మేనేజర్ తో పలుమార్లు చర్చించి కార్మికుడికి గత సంవత్సరం జనవరి నెల మొత్తం రావాల్సిన వేతనం, 80,000/- వేల రూపాయలు ఇప్పించారు. సైట్ ఇంజనీర్ ఎస్.వి. రామ్మోహన్ రావు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన రవి సింగ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఎలక్షన్ నామినేషన్ పక్రియ ప్రారంభించిన ఎలక్షన్ అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనది సోమవారం ఎన్నికల అధికారులు ఎమ్మెస్ రాఘవరావు, వట్టికూటి అంజయ్య లకు హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి జక్కుల వీరయ్య, ఉపాధ్యక్ష పదవికి కుక్కడపు సైదులు, ప్రధాన కార్యదర్శి పదవికి బి.నాగేశ్వరరావు(నగేష్ రాథోడ్) జాయింట్ సెక్రెటరీ పదవికి మద్దుల నాగేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ పదవికి కొణతం శ్రీనివాసరెడ్డి, కార్యవర్గ సభ్యురాలుగా షేక్ మౌలాబీల నామినేషన్ దాఖలు చేయగానామినేషన్ పత్రాలను స్వీకరించినారు ప్రక్రియ మంగళవారం వరకు జరుగుతుండడంతో మిగతా పోస్టులకు కూడా భారీ ఎత్తున నామినేషన్లు దాఖలయ్యే అవకాశాలున్నాయి.ఎట్టకేలకు హుజూర్ నగర్ న్యాయవాదులు హైకోర్టు ను ఆశ్రయించడంతో ఎలక్షన్ జరగడం సంతోషంగా ఉందని న్యాయవాదులు చర్చించుకుంటున్నారు

# స్వర్ణగిరి నాట్య నీరాజనం: భారతీయ నాట్య సంప్రదాయాలకు అద్భుత నివాళి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



భువనగిరి సమీపంలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వేదికగా “రిఫ్లెక్షన్స్ గురు” ఆర్ట్ అసోసియేషన్ వారు ఘనంగా నిర్వహించిన “స్వర్ణగిరి నాట్య నీరాజనం” అనే భారతీయ సంప్రదాయ నృత్యోత్సవం గొప్ప సందడితో సాగింది. ఈ కార్యక్రమంలో దక్షిణాది రాష్ట్రాల నుండి వచ్చిన 70 మంది కళాకారులు సుమారు 6 గంటలపాటు విభిన్న శైలుల నాట్య ప్రదర్శనలతో మంత్ర ముగ్ధులను చేశారు. స్వర్ణగిరి టెంపుల్ జీఎం శ్రీ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలనం చేసి నృత్యోత్సవానికి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ నాట్యాచార్యులు డా. వెంపటి శ్రావణి, తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జె.ప్రేమ్ ముఖ్య అతిథులుగా హాజరై, కార్యక్రమాన్ని మరింత వైభవంగా మార్చారు. వివిధ నాట్య గురువులను సత్కరిస్తూ ‘నాట్య కళా ప్రదాయిని’ అవార్డులు, కళాకారులకు ‘నాట్య కౌముది’ అవార్డులు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ శ్రీవారి దివ్య ప్రసాదం, ప్రత్యేక దర్శనం లభించడం విశేషం. కళాకారుల తల్లిదండ్రులు, గురువులు ఈ అద్భుత కార్యక్రమం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని భవితరాలకు అందించడంలో ముఖ్య పాత్ర వహిస్తున్నాయని ప్రశంసించారు. భక్తి, నృత్యం, భరత నాట్య సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ నాట్య నీరాజన కార్యక్రమం భక్తులు, కళారసికుల మనసును తాకింది.రిఫ్లెక్షన్స్ గురు వారు ఈ పుణ్యకార్యంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సాంస్కృతిక వేడుకలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు.

# భూభారతి 2025 చట్టం రైతులకు చుట్టం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గుంతక ఏప్రిల్ 21 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ







1800 కోట్లతో డిండి ఎత్తిపోతల పథకం – అందరికీ ఇందిరమ్మ ఇండ్లు –భూభారతి చట్టంతో రైతుల కష్టాలుతీరుతాయిఅసైన్డ్ భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాలిస్తాము – ఇది ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటుంది చందంపేట మండలం చందంపేటలో భూభారతి 2025 చట్టం కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి దేవరకొండ శాసనసభ్యులు ఎమ్మెల్యే బాలు నాయక్ అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త రెవెన్యూ 2025 భూభారతి చట్టం ప్రజల సమస్యలు తీర్చడానికి తెచ్చిన ఒక గొప్ప చట్టమని కలెక్టర్ అన్నారు. ఈ చట్టంలో భూ సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం మాకు వెసులుబాటు కల్పించిందని కలెక్టర్ అన్నారు. గతంలో ధరణి చట్టంలో ఇలాంటి వెసులుబాటులు కల్పించలేదని రైతులు మా వద్దకు భూ సమస్యలపై వచ్చిన మేము రైతులకు ఎలాంటి సమస్యలు పరిష్కారం చేసే పరిస్థితి ఉండేది కాదని కలెక్టర్ అన్నారు. భూభారతి చట్టంలో అన్ని భూములకు పరిష్కారం చూపించే విధంగా దాదాపు 80% స్థానిక తహసిల్దార్ వద్దే పరిష్కారం అవుతుందని కలెక్టర్ అన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ భూభారతి చట్టాన్ని మేధావులు రైతుల సలహాలతో రాత్రింబవళ్లు ఆలోచన చేసి 2025 భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేయ డం జరిగిందని బాలు నాయక్ అన్నారు. భూభారతి చట్టం వచ్చే తరాలకు దాదాపు 100 సంవత్సరాలుగా ఈ చట్టం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. చందంపేట మండలంలో 500 ఎకరాలు భూమి ఉంటే దాదాపు 1000 ఎకరాలకు పాసుబుక్కులు ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు. అసైన్డ్ భూమి ఫారెస్ట్ భూమి డిపార్టు భూములను కూడా సమస్య లేకుండా పరిష్కరించాలని ఎమ్మెల్యే బాలునాయక్ మంత్రికి వివరించారు. 2009 ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పేర్లు స్థిరస్థాయిగా నిలుస్తాయని బాలు నాయక్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో వ్యవసాయ భూమి ఉన్నా , రైతులు కూలీలుగా పని చేస్తున్నారని అందుకోసం ఎస్ఎల్బీసీ నక్కలకండి గండి ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తిచేస్తే దేవరకొండ నియోజకవర్గం మునుగోడు నియోజకవర్గం లక్షల ఎకరాలు సాగు త్రాగు నీరు ప్రజలకు అందుబాటులోకి వస్తుందని బాలు నాయక్ అన్నారు. ఎండి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదుల నుండి డిండి ఎత్తిపోతల పథకానికి రూ.1800 కోట్లు మంజూరు చేశారని ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా న ని ఎమ్మెల్యే అన్నారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తున్నామని అందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు రైతు భరోసా రైతు రుణమాఫీ రూ.500 ల కే గ్యాస్ సిలిండర్ రైతులు పండించే వరి ధాన్యానికి బోనస్ గా రూ.500 రూపాయలు ఇస్తున్నామని బాలు నాయక్ అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి 2020 చట్టం లో కొంతమందికి మాత్రమే ఉపయోగపడిందని రైతులకు అన్యాయం జరిగిందని ఇది ఆలోచన చేసి కాంగ్రెస్ ప్రభుత్వం 2025 భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధరణి చట్టంలో అన్ని తప్పులే ఉన్నాయని అందుకే ధరణి చట్టాన్ని తీసివేసి 2025 భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని మంత్రి అన్నారు. అసైన్డ్ భూములలో నిజమైన రైతులు కబ్జాలో ఉండీ వ్యవసాయం చేసుకుంటున్నారో వాళ్లందరికీ జూన్ రెండు తర్వాత రాష్ట్రమంతటా రెవెన్యూ శాఖ అధికారులు మీ మీ గ్రామాల వద్దకు వచ్చి సర్వేలు చేసి మీకు పట్టాలిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గతంలో చాలా తప్పులు ధరణి లో జరిగాయని పట్టా భూములు కూడా అసైన్ భూములుగా పడ్డాయనీ ఆ భూములను పరీక్షించడానికి కలెక్టర్లకు కూడా ఆ ప్రభుత్వంలో అధికారాలు లేవని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే జూన్ రెండు తర్వాత పదివేల 9 42 వీఆర్ఏలను భర్తీ చేస్తున్నామని దీని ద్వారా భూ సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయని మంత్రి అన్నారు. ఆధార్ కార్డులా గే భూ ఆధార్ కార్డులు రైతులకు ఇస్తామని సాదా బైనామాలు కూడా త్వరలో పరిష్కారం అవుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూభారతి అవగాహన సదస్సుకు వచ్చిన కొంతమంది రైతులను మాట్లాడవలసిందిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచించారు. రైతులు కొంతమంది తన సమస్యలు మంత్రి దృష్టికి తీసుకురావడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. మండలానికి సంబంధించిన తాసిల్దార్లను పిలిపించి వెంటనే ఆ రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని ఆర్డీవో తాసిల్దార్ లకు సహించారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్సీలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ జిల్లా ఎస్పీ శరత్చంద్ర కుమార్ దేవరకొండ ఏఎస్పీ మౌనిక ఆర్డిఓ రమణారెడ్డి తాసిల్దార్లు సంతోష్ కిరణ్ కుమార్ ఎంపీడీవో ప్రభుత్వ అధికారులు నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్ కొర్ర రామ్ సింగ్ నాయక్ హరికృష్ణ మాజీ జడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్ మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు మాజీ కోఆప్షన్ సభ్యులు వివాద సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో అవినీతి

పని చేసిన డబ్బుల కోసం కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న.
రాజకీయ నాయకుల అండతో అక్రమాలకు పాల్పడుతున్న ఉపాధి హామీ సిబ్బంది.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఉపాధి హామీలో పని చేసిన కూలి డబ్బుల కోసం కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న మహిళ బాధితురాలు చాపల మంగమ్మ.రాజకీయ నాయకుల అండతో అక్రమాలకు పాల్పడుతున్న ఉపాధి హామీ సిబ్బందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలపై ప్రశ్నించిన ప్రజలకు కూలీ డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు పెడుతున్న పిల్డ్ అసిస్టెంట్.ఉపాధి హామీ సిబ్బంది అక్రమాలకు వత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకులు.అక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన తిరిగి పోస్టింగ్ ఇప్పిస్తున్న రాజకీయ నాయకులు.ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ పరిగి నియోజకవర్గంలోని కుల్కచర్ల మండల కేంద్రంలో ఉపాధి కార్యాలయం ముందు మహిళా ధర్నా చేస్తుంది.కూలీ డబ్బులు రాక వాటి కోసం మహిళా ధర్నా చేస్తుంది.విధి లేని పరిస్థితుల్లో చేసిన పనికి కూలి డబ్బులు చెల్లించకుండా కుల్కచర్ల గ్రామనికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమలకు పాల్పడుతున్నాడని మహిళ ఉపాధి హామీ కార్యాలయం ముందు ఆందోళన చేస్తుంది.

## ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి.

మార్త ప్రశాంత్.......
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




ఈనెల 25 నుండి 27 వరకు ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ ఐదవ రాష్ట్ర మహాసభలు జయప్రదం కోరుతూ ఎస్ఎఫ్ఐ మధిర మండల కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మార్త ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు హాజరై రాష్ట్ర విద్యారంగ సమస్యల పైన చర్చించి భవిష్యత్తు పోరాటాలకు ప్రణాళిక తయారు చేయనున్నట్లు తెలియజేశారు. ఈనెల 25న ఖమ్మం లో భారీ విద్యార్థి ప్రదర్శన జరుగుతుందని దానిని విద్యార్థులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షులు మారబత్తుల మణి వెలిజాల గోపి నాద్ వెంకటేశ్వర్లు రవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కరెంటు సరఫరాలో అంతరాయం

మహమ్మదాబాద్ ఏప్రిల్ 21 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం 33 కెవి లైన్ పనులు నడుస్తున్నందున నేడు2గంటల నుండి 5 గంటల వరకు మహమ్మదాబాద్ మండలంలో కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడి మద్దిలేటి, ఏ ఈ సత్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా ఉంటుదని రైతులు సహకరించాలని కోరారు.


## నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

వలిగొండ ఏప్రిల్. 22 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు శ్రీ వెంకటేశ్వర జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో భూ భారతి చట్టంపై .అవగాహన సదస్సు కలదని వలిగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య ఒక.ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవిన్యూ శాఖ మంత్రి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా వస్తున్నారని ఆయన అన్నారు అధికారులు రైతులు పాల్గొనాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

## భర్తను హత్య చేసిన భార్య...

ప్రజాగొంతుక (పాపన్నపేట ఏప్రిల్ 21)



ప్రతి రోజూ మద్యం సేవించి వస్తున్నాడని తన భర్తను భార్య హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని నామాపూర్ లో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు...గ్రామానికి చెందిన గొల్ల జోగయ్య (51) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసగా మారాడు.ప్రతి రోజూ మద్యం తాగి ఇంటికి రావడంతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి.విసుగు చెందిన భార్య నాగమ్మ ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఇంట్లో చిన్న కూతురుతో కలిసి జోగయ్య మెడకు చీరతో ఉరి బిగించి హత్య చేసింది.కూతురు అతని కాళ్ళు పట్టుకోగా నాగమ్మ గొంతుకు ఉరి బిగించింది.సాయంత్రం సమయంలో పొరుగున ఉన్నవారు జోగయ్య ఇంటికి వెళ్ళారు.ఇంట్లో చలనం లేకుండా జోగయ్య పడి ఉండటాన్ని గమనించి చికిత్స కోసం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.అక్కడే మార్చరీలో శవాన్ని భద్రపరిచారు.సోమవారం బంధువులకు విషయం తెలువడంతో వారు అక్కడికి చేరుకొని పరీక్షించగా జోగయ్య మెడకు కమిలిన గాయం కనిపించింది.అనుమానం వచ్చి భార్య నాగమ్మను నిలదీయడంతో అసలు విషయం బయటపడింది.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.మృతుడి సోదరి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థుల విజయం సంచలనం

జేఈఈ మెయిన్స్‌లో పాలమూరు జోన్ నుంచి ఘన ఫలితాలు విజయాన్ని కోలాహలంగా జరుపుకున్న జడ్చర్ల శాఖ జడ్చర్ల, ఏప్రిల్ 21 (ప్రజా గొంతుక)

జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు సంచలన విజయం సాధించారు. ముఖ్యంగా పాలమూరు జోన్‌కు చెందిన జడ్చర్ల శాఖ విద్యార్థులు మెరిశారు. ఈ ఘన విజయం సందర్భంగా జడ్చర్ల బ్రాంచ్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులతో కలిసి విజయోత్సవం జరిపారు.ఈ సందర్భంగా పాలమూరు జోన్ ఏజీఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "పరీక్ష ఏదైనా గెలుపు శ్రీ చైతన్యదే. ఇది తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, విద్యార్థుల కృషికి ఫలితం. మేధావుల కరికులం కు ఇది నిదర్శనం," అని తెలిపారు.విజయోత్సవ కార్యక్రమంలో శాఖ ప్రిన్సిపల్ డాక్టర్ సజీలా పర్వీన్ మాట్లాడుతూ విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఐపీఎల్ కేటగిరీ నుండి అభినవ్ యాదవ్, సుశాంత్ రెడ్డి, సాయి ప్రణయ్ రెడ్డి, లలిత్ తులసీరామ్, హర్షవర్ధన్ రాథోడ్‌లు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని కోఆర్డినేటర్ రఘుబాబు తెలిపారు.కార్యక్రమంలో డీన్ విజయవర్ధన్ రెడ్డి, సీ బ్యాచ్ ఇంచార్జ్ స్రవంతి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.




## ఆర్థికఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాగొంతుక (పాపన్నపేట ఏప్రిల్ 21)



ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసగా మారి పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బాచారం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన రావుగారి ఆంజనేయులు(40) గత కొన్నేళ్లుగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత కొన్నేళ్ల కిందట ఇంద్రేశంలో రేకుల ఇళ్లు నిర్మించుకున్నాడు.ఇంటి నిర్మాణం కోసం కొంత అప్పు అయింది.ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో మద్యానికి బానిసగా మారాడు.ఈ నెల 19న గ్రామంలో బంధువుల ఫంక్షన్ లో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చాడు.అదే రోజు సాయంత్రం గ్రామ శివారులోనీ చేను వద్ద పురుగు మందు సేవించాడు.అటుగా వెళ్లిన వారు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడికి భార్యతో పాటు కూతురు, ఇద్దరు కుమారులు, ఉన్నారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, ఉద్యమకారుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కేసీఆర్ కి,పార్టీ కార్యకర్తలకు వారిధిగా ఉంటాను నేను.కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి నేను తీసుకెళ్తాను.ఏ చిన్న అవసరమున్నా నన్ను కార్యకర్తలు.సంప్రదించవచ్చు.కార్యకర్తలను కాపాడుకోవడాన్ని బాధ్యతగా భావిస్తాను.తెలంగాణను కాపాడడమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యం.కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుంది.ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదు.ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ .మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉంది.అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్దాలు చెబుతున్నారు.2004లో చచ్చిన పీనుగలా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చింది.2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించింది.వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టుకొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదు.లక్షా 60 వేల కోట్లుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారు.తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని చెబుతున్నారు.తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు పెట్టింది.ఆ 10 వేల కోట్లతో రైతు భరోసా,రుణ మాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు.కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదు.మరి ఈ 10 వేల కోట్లు ఎక్కడ పోయినట్లు?కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలి.ప్రస్తుత పాలకులు చూడడానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.లేనిపోని హామీ ఇచ్చింది.అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదు.అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్ గా నిలబెట్టిన ఘనత కేసీఆర్ ది రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారు.సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారు.తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకింది.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన ద్రోహి.భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే.అలాంటి ద్రోహులను చాలా చూశాం... కుట్రలను చూశాం.బీఆర్ఎస్ కార్యకర్తలు ఏమరపాటుగా ఉంటే కచ్చితంగా కాంగ్రెస్ తెలంగాణను ఆగం చేస్తుంది.మోసపోతే గోస పడుతారని కేసీఆర్ పదే పదే అన్నారు.మోసం చేయడం కాంగ్రెస్ నైజం అని అన్నారు.

## యాదవులకు ప్రభుత్వా అన్ని సంక్షేమ పథకాలు అందించాలి

బి యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు కుంట రవీందర్ యాదవ్



మంగపేట // ప్రజా గొంతుక : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులకు అన్ని రకాల సంక్షేమ పథకాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా అందించి పూర్తిగా ఆదుకోవాలని యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు కుంట రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు సోమవారం మండలంలోని కమలాపురంలో సీనియర్ సంఘ నాయకుడు నిమ్మల రాంబాబు యాదవ్ మాతృమూర్తి గంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుని కుటుంబాన్ని రవీందర్ యాదవ్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం సంఘ సమావేశం జరగగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ కులస్తులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరిగా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓట్లను వేయించుకున్న ప్రభుత్వాలు గద్దెను ఎక్కి యాదవులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని విడనాడి యాదవులకు సంక్షేమ పథకాలను అందించి పూర్తిగా అండదండలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో అన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి యాదవ్. జిల్లా నాయకులు అల్లంముల చంటి యాదవ్. అంతటి నాగరాజు యాదవ్. రవి యాదవ్. పులి గిల్లా శ్రీనివాస్ యాదవ్, దోమల నరసయ్య యాదవ్, చీకుర్తి సుధాకర్ యాదవ్, మండల నాయకులు కిష్టయ్య యాదవ్, గంగుల సంపత్ యాదవ్, గంగుల చంటి యాదవ్, తదితరులు పాల్గొన్నారు,

## వరంగల్ జిల్లా కలెక్టర్ కువినతిపత్రం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ జిల్లా కలెక్టర్ కి ఉద్యమ నమస్కారములతో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది






డిమాండ్స్

1) రాజీవ్ యువ వికాస్ లబ్దిదారులు ఎంపికల్లో రాజకీయ జోక్యాన్ని నివారించాలి.

2) గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ నిధుల గురించి అప్లై చేసుకున్న వారి డాటా ఉండడం వలన కొత్తగా ఎంట్రీ కావడం లేదు కావున వెంటనే దానిని సరి చేసి రాజీవ్ యువ వికాస్ తేదీలను పొడిగించాలి.

3) ఎస్సీ ఇండస్ట్రీస్ 2018-2022 ఉన్న సబ్సిడీలను తక్షణమే విడుదల చేయాలి.

4) ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలి.

5) ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి.

6). దళితులపై దాడికి పాల్పడిన వారిపై ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే చట్ట పరంగా చర్యలు తీసుకోనీ స్టేషన్ బెయిల్ రాకుండా నివారించాలి.

7) మిగులు భూములను దళితులకు పంచి ఇళ్ల పట్టాలు ఇవ్వాలి.

8) గత కొన్ని రోజులుగా వరంగల్ జిల్లా తూర్పు విలేకరులు తమకు గత ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్రూం ఇండ్ల కొరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది కావున పట్టాలు వారికి ఇచ్చి రిలే నిరాహారదీక్షలకు ముగింపు పలకాలి.సామాజిక ఉద్యమ అభివందనాలతో....సంఘీ ఎలేందర్ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు జన్ను రవి దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతినిధి వర్గం రాచర్ల రాజేందర్,రాజేష్,బాణాల మహేష్,మంద నవీన్,ఠాగూర్,సునీత,వేల్పుకొండ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వచ్ఛమైన నీటి కోసం గొప్ప దానం

పాకెట్ మనీతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఇద్దరు విద్యార్థినులు

సామాజిక సేవకు యువత ముందుకు రావాలి %-% కేశంపేట సీఐ నరహరి కేశంపేట, ఏప్రిల్ 21(ప్రజా గొంతుక)




స్వచ్ఛమైన నీరు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఊరట కలిగించేలా నిర్దవెల్లి జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను కేశంపేట సీఐ నరహరి ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన చలసాని ప్రతీక మరియు చలసాని హన్సిక తమ పాకెట్ మనీని ఆదా చేసి, రూ.50వేల విలువైన ఫిల్టర్ వాటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.“తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులను ఖర్చు చేయకుండా, కిడ్డీ బ్యాంక్‌లో దాచిపెట్టి, అది సమాజానికి ఉపయోగపడేలా వినియోగించడం ఇతరులకు స్ఫూర్తిదాయకం” అని ఆయన ప్రశంసించారు. బీటెక్ చదువుతున్న అమ్మాయిల ఆలోచన అభినందనీయం అని పేర్కొన్నారు. యువతీ యువకులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని, అందర్నీ ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి ఈ అవకాశం కోసం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్, పూర్వ స్కూల్ కమిటీ చైర్మన్ కోడిగంటి నాగరాజు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూ-భారతి నూతన ఆర్ ఓ ఆర్ 2025 చట్టంపై అవగాహన కల్పించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజా గొంతుక ఎలిగేడు/ఇరుగురాల ప్రశాంత్




ఎలిగేడు మండల కేంద్రంలోని సోమవారం రైతు వేదికలో భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని భూ భారతి చట్టంపై అందులో ఉన్న అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూముల పై వారికి పూర్తి యజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొద్దుపరుస్తూ ఈ నూతన ఆర్ ఓ ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. ధరణి స్థానంలో కొత్తగా భూభారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధన ఉన్నాయని తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దులు వంటి సమగ్రమైన వివరాలతో భూధార్ తీసుకురాబోతుందని పేర్కొన్నారు. చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని భూమి రిజిస్ట్రేషన్ ముటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయవలసి ఉంటుంది అని పేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్లో ఉన్న సాదా బైనామా పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు, వారసత్వ భూముల ముటేషన్ గడువులోపు పూర్తిచేయడం సక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నీబద్ధత తో పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు రెవిన్యూ ,ఎలిగేడు మండల ఎమ్మార్వో బసీరుద్దీన్, ఎంపీడీవో భాస్కరరావు, ఎంపీఓ కిరణ్, ఆర్ఐ జయ లక్ష్మి వ్యవసాయ అధికారి ఉమాపతి ఏపీఎం సుధాకర్, ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.....



# బొడ్రాయి పండుగ కులాల గోడలు కూల్చే పండుగ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :

ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలిచే బొడ్రాయి పండుగను ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులు సన్నద్ధమవుతున్నారు. "కులాల గోడలు కూల్చేద్దాం" అనే నినాదంతో మండికారి బాలాజీ అడ్వకేట్ రచించిన కవిత ఈ పండుగకు ఆత్మను పోస్తోంది.ఈ పండుగ సందర్భంగా గ్రామమంతా పసుపు కుంకుమలతో, పచ్చటి తోరణాలతో అలంకరించబడుతుంది. శీతలాపరమేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జలముతో శిలను అభిషేకిస్తారు. వేదమంత్రాలతో, భజంత్రీలతో ఊరేగింపు, బోనాలు, మంగళహారతులు అన్నీ కలిపి పండుగ శోభను పెంచుతాయి.ఈ పండుగ ముఖ్య ఉద్దేశం ం కుల భేదాలను పక్కన పెట్టి, గ్రామ సమైక్యతను నిలబెట్టడం. గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా పాల్గొని, సంప్రదాయాన్ని కొనసాగించేందుకు ముందుకు రావాలి.

# రవాణా వ్యవస్థ బాగుపడితేనే దేశం ముందుకెళ్తుందని చెప్పిన వ్యక్తి అటల్ బీహార్ వాజ్పేయి

అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడుకల్లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి.
ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 21



హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్వీకెకె పంక్షన్ హాల్ లో జిల్లా స్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా జయంతి వారోత్సవాలు జరుపుతూ మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలను మరియు మరియు వక్స్ బోర్డు కు సంబంధించిన అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధులు చందుపట్ల కీర్తిరెడ్డి,వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 75 సంవత్సరాలు ఈ దేశాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ ఎత్తుకున్న నినాదం గరీబటావో అది ఇప్పటికి నెరవేరలేదు ఈ దేశంలో అంబేద్కర్ మా పార్టీ వాడు అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను చాలా సందర్భంలో అంబేద్కర్ ను అక్కున చేర్చుకున్న భారతీయ జనతా పార్టీ ఆయనకు మద్దతు తెలుపుతూ బిజెపి అధికారంలోకి వచ్చాకే అంబేద్కర్కు భారతరత్న ఇవ్వడం జరిగింది పార్లమెంట్ హాల్లో ఆయన చిత్రపటం పెట్టడానికి కూడా మనసు పని కాంగ్రెస్ ఆయనకు ఏదో చేసిందని ఈరోజు దేశంలో జై భీమ్ జై బాపు జై సంవిదాన్ అని చెప్తూ బ్యానర్లు పట్టుకుని ఏదో కపట పాదయాత్రలు చేస్తున్నదని అదేవిధంగా అటల్ బీహార్ వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఎంతో ఉన్నత విలువలైన రాజకీయాలు నడిపిస్తూనే ఈ దేశ అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడ్డాడని రవాణా వ్యవస్థ బాగుపడితేనే దేశం బాగుపడుతుందని ముందే అంచనా వేసిన అటల్ బీహార్ వాజ్పేయి గారు స్వర్ణ చతుర్భుజి అనే పథకం ద్వారా దేశంలో అన్ని రాష్ట్రాలకు ప్రధాన రహదారులను అనుసంధానం చేసే విధంగా రోడ్ల నిర్మాణం చేపట్టారని ప్రోగ్రాం పరీక్షలు చేపట్టి ప్రపంచ దేశాలకు భారతీయ సత్తా చాటి చెప్పారని అదేవిధంగా వక్ఫ్ బోర్డు ద్వారా ఈ దేశంలోనే ముస్లిం పేదలకు ఏం న్యాయం జరిగిందని అందులోని కొన్ని వర్గ ప్రజలే వక్ఫ్ ద్వారా లబ్ధి పొందుతున్నారు తప్ప వక్స్ బోర్డు ఆధీనంలో కొన్ని లక్షల ఎకరాల భూమి ఉంది అని ఆ భూముల ద్వారా పేద ముస్లిం సోదరులకు అబోర్డు ఏం చేసిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి, వెన్నంపల్లి పాపయ్య,చదువు రామచంద్రరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు బట్టు రవి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి జిల్లా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవికిరణ్ కిసాన్ మోర్చా అధ్యక్షులు పోల్సనీ తిరుపతిరావు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు పులియాల రాజు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సయ్యద్ సర్వర్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు జగ్గయ్య యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్,అధ్యక్షులు మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి లడే శివ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గాదె రమాదేవి,దళిత మోర్చా మండల అధ్యక్షుడు మంద సురేష్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్, గంగుల రమణారెడ్డి, వనం దేవరాజు, మోత్కూరి సత్యనారాయణ, ఎర్ర రాకేష్ రెడ్డి కడారి చంద్రమౌళి, బాసాని నవీన్, బత్తుల రాజేష్, మేకల సుమన్, కోమటి రాజశేఖర్, పున్నం సాంబయ్య, కన్నెబోయిన రమేష్, ముల్కనూరి వెంకటేష్, మంద మధు, చెక్క దినేష్, మునుకుంట్ల చంద్రమౌళి, మూడేడ్ల పైడి, పరుష బోయిన శంకర్, లావుడియా జగన్ నాయక్, కృష్ణ, వైనాల వీరస్వామి, సీతారాం రెడ్డి,వంగరి వంశీ, గాదె సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి, బొంకూరి శివ,జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశం

27న చలో వరంగల్ %-% రాజశక్తి ప్రదర్శనకు సిద్ధం
రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి భారీ తరలింపునకు ఏర్పాట్లు
రాజేంద్రనగర్, ఏప్రిల్ 21 (ప్రజా గొంతుక):

బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన చలో వరంగల్ %-% రాజతోత్సవ సభకు భారీగా ప్రజలు తరలివెళ్లేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న ఈ మహాసభ విజయవంతం చేయడానికి పార్టీ కీలక నాయకులు సమావేశమయ్యారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పి. కార్తీక్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మండల ఎంపిపి శ్రీమతి జయమ్మ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, డీసీసీబీ డైరెక్టర్ సతీష్, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, సత్యనారాయణ గౌడ్, రాజశేఖర్ గౌడ్, యాదగిరి, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్యాక్స్ చైర్మన్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.సభలో మాట్లాడుతూ నాయకులు, "బీఆర్ఎస్ పార్టీ సాధించిన అభివృద్ధి, ప్రజల మద్దతుతో మళ్లీ ప్రజాక్షేత్రంలో బలంగా నిలుస్తోంది. వరంగల్ సభ ఆత్మవిశ్వాసం ప్రదర్శనకు మారు పేరుగా నిలవనుంది," అన్నారు.

# తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడ్డ తిమింగలాలు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా మణుగూరు రక్షక భట నిలయములో నమోదైన ఒక కేసులో ఫిర్యాదుధారుని అతని బంధువు పేర్లను నిందితులుగా చేర్చకుండా ఉండటానికి అధికారిక అనుకూలతను చూపేందుకు ఫిర్యాదుదారుని నుండి రూ.4,00,000/- డిమాండ్ చేసి, రూ.1,00,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన మణుగూరు రక్షక భట నిలయ అధికారి (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) ఎస్. సతీష్ కుమార్ మరియు టీవీ రిపోర్టర్ ఎం.గోపి. ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతి నిరోధక శాఖ వారి "టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి"అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన "వాట్సాప్( 9440446106) ఫేస్ బుక్ ( మరియు ఎక్స్ ( తెలంగాణ ఏసీబీ)" తెలంగాణ అనిశా ద్వారా కూడా సంప్రదించవచ్చును.ఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడును.

# భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరవుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. కాంగ్రెస్ శ్రేణుల కు పిలుపు నిచ్చిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు- భూక్య గోపాల్ నాయక్.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 21 ఏప్రిల్ 2025.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని రేపు మంగళవారం ( 22 /04/2025 ) రోజున ఉదయం 9.00 గంటలకు చెన్నారావుపేట మండల కేంద్రం రైతు వేదిక వద్ద శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా రానున్నారు.కావునజిల్లా కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులకు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులకు యువజన కాంగ్రెస్ మహిళ కాంగ్రెస్ ఎస్సి ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ సెల్ కిసాన్ సెల్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి.సమయం: రేపు ఉదయం 9.00 గంటలు..పై కార్యక్రమానికి పాత్రికేయ మిత్రులు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి.మీజిభూక్య గోపాల్ నాయక్కాంగ్రెస్ మండల అధ్యక్షుడుచెన్నారావుపేట మండలం.



# జైబాపు జైభీమ్ జైసంవిధాన్

రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సరూర్ నగర్ డివిజన్ కోఆర్డినేటర్ భార్గవ్ రామ్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలను ప్రజలు వివరించాలని పార్టీ నేతలు కార్యకర్తలుకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ భారత్ జోడయాత్ర ద్వారా దేశ ప్రజలను సమనత్వం చైతన్యవంతం చేశారని అన్నారు. 11 ఏళ్లగా రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని మండిపడ్డారు.జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు రాజ్యాంగ విలువలని గౌరవిస్తూ రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ తీసుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ యాదవ్ సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,శంకర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్,మాజీ అధ్యక్షులు చిక్కుళ్ళ శివ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుల్షన్,ఇమ్రాన్ అలీ,గంగం కిషోర్,యూనుస్,రంజిత్,భాస్కర్,నరేందర్ ముదిరాజ్, కడారి యాదయ్య యాదవ్, నరసింగ్ యాదవ్,అప్ప రావు,అజీజ్, ఆసిఫ్, లడ్డూ,మహిళా నాయకురాలు అరుణ,సంగీత, శైలజ రేష్మ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

ప్రజా గొంతుక
మంగళవారం 22 ఏప్రిల్ 2025



# ప్రగతి భవన్‌లో జిల్లెల్ల చిన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అమడపురం రాజు గౌడ్

ప్రాంతీయ అభివృద్ధిపై సమీక్ష, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చ
హైదరాబాద్, ఏప్రిల్ 21 (ప్రజా గొంతుక):

తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డా. జిల్లెల్ల చిన్నారెడ్డిను ఈరోజు ప్రగతి భవన్‌లో అమడపురం రాజు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక అంశాలు, ప్రభుత్వ పథకాల అమలు పై వీరిద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగినట్టు సమాచారం. ముఖ్యంగా పల్లె ప్రగతి, పట్న ప్రగతి, పథకాలకు సంబంధించిన ప్రజల వినతులు, వాటి పరిష్కారాలు వంటి అంశాలపై రాజు గౌడ్ చర్చించినట్టు తెలిపారు.డా. చిన్నారెడ్డి నుంచి లభించిన సూచనలు, మార్గదర్శకాలు తనకు మిశ్రమమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేయడానికి బలంగా నిలుస్తాయని అమడపురం రాజు గౌడ్ వెల్లడించారు.



# మున్సిపల్ కమిషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ అల్లే మారుతి ప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్ లను సోమవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, మాల యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5 న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, ఈనెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి జయంతి, వర్ధంతి వేడుకలను కూడా ఇకనుండి ఇదేవిధంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు అందరి సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డి, ఉయ్యాల నర్సయ్య, మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, గోరుమంతుల సత్తయ్య, బలిజ సంతోష్ కుమార్, సామల్ల వేణుగోపాల్, కండ్లే మైకల్, బద్ది మురళీధర్, జాగిలం భాస్కర్ తదితరులు ఉన్నారు.



# ఆది శ్రీనివాస్ ను సన్మానించిన జువ్వడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

ప్రస్తుతవేములవాడ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాజీ వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరసత్వం పై చేసిన న్యాయపోరాటం లో దేశ అత్యున్నత న్యాయస్థానం ఆది శ్రీనివాస్ కు అనుకూలంగా తీర్పునివ్వడం చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదు అని పేర్కొన్న సంగతి విధిత మె ఆది శ్రీనివాస్ కు 25 లక్షలు చెల్లించాల్సిందిగా అదేవిధంగా న్యాయ ప్రాధికారిక సంస్థకు 5 లక్షల రూపాయలు రమేష్ బాబు చెల్లించాల్సిందిగా గతంలో ఇచ్చిన తీర్పులో దేశ సర్వోన్నత న్యాయస్థానం పేర్కొనగా ఈరోజు హైదరాబాద్ లో రమేష్ బాబున్యాయవాదులద్వారఆది శ్రీనివాస్ కు 25 లక్షల రూపాయలు చెల్లించారు ఈ సందర్భంగా జువ్వడి క్రిష్ణరావు ఆది శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ భారత పౌరసత్వం లేనప్పటికి చె న్నమనేని రమేష్ బాబు తప్పుడు అఫిడవిట్ సమర్పణ ద్వారా శాసనసభ్యునిగా ఎన్నికై ప్రభుత్వ నుండి జీతభత్యాల రూపంలో తీసుకున్న డబ్బులు మొత్తం రాష్ట్ర ప్రభుత్వం రికవరీ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు బొమ్మ శ్రీరా%శీ% చక్రవర్తి పాల్గొన్నారు

# జిల్లా స్థాయి క్విజ్ పోటీలో కట్లకుంట విద్యార్థి క్రిస్టిన కు మూడవ స్థానం ...

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంట ప్రాథమిక పాఠశాలకు చెందిన 3వ తరగతి విద్యార్థిని బుయ్య క్రిస్టిన సోమవారం రోజున జరిగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో విశేష ప్రతిభ కనబరిచి మూడవ స్థానం సాధించింది. ఆమె ఈ ఘనతను సాధించి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం మరియు మెమెంటో స్వీకరించడం గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా ఆమెను పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మరియు అమ్మ ఆదర్శ పాఠశాల తరపున హృదయపూర్వకంగా అభినందించారు. బి. క్రిస్టిన చిన్న వయసులోనే విద్యపట్ల చూపిస్తున్న ఆసక్తి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి

అధికారులకు ఆదేశాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి...వేసవికాలం నీటి ఎద్దడిని నివారించేందుకు రాబోవు వర్షాకాలం ముందస్తు జాగ్రత్తల నిమిత్తము, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి ఈ ప్రత్యేక సూచనలు, ఆదేశాలు ఇవ్వటం జరిగినది. వేసవి కాలంను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీలు బ్లాక్ కాకుండా చూడాలని, అదేవిధంగా రోడ్డుపై ఉన్న ప్యాచ్ వర్క్ చేసి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూడాలని కోరారు.మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మూడు చెరువుల చుట్టూ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, వాటి నిర్వహణ కొరకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.మూడు చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తీసివేసి చెరువుల సుంద్రీకరణలో భాగంగా పరిశుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా చందన చెరువు వద్ద నూతన టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు, అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న టాయిలెట్స్ అన్నిటిని మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేట్టు చూడాలనికోరారు..బాలాపూర్ సెంటర్ వద్ద ఉన్న లేబర్ అడ్డాను, స్ట్రీట్ వెండర్స్ షెడ్ వద్దకు తరలించాలని ఆదేశించడం జరిగినది..మీర్పేట్ రైతు బజార్ పక్కన ఉన్న స్ట్రీట్ వెండర్ షడ్ను ఆక్షన్ ద్వారా లబ్ధిదారులకు ఆలోట్ చేయాలని కోరడం జరిగినది..ఈ సందర్భంగా సూచనలు ఆదేశాలిస్తూ, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోవు వర్షాకాలన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ అలసత్వం ప్రదర్శించవద్దని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఒక ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని, అధికారులను కోరడం జరిగినది.



# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో...

.-ఐఎఫ్టియు 139 మేడే పిలుపు పోస్టర్లు విడుదల
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా గొంతుక):

ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వాన్ని గురిచేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కార్ తెచ్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాటాన్ని తీవ్రతరం చేద్దాం లేబర్ కోడులు రద్దు చేసి గత కార్మిక చట్టాన్ని కొనసాగించాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ స్కీమ్ వర్కర్లని రెగ్యులర్ చేయాలని గ్లోబల్ పెట్టుబడిని గ్లోబల్ శ్రమశక్తి కాదని తదితర డిమాండ్ల కోసం 139వ మే డే ప్రత్యేకంగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపు ఇస్తున్నది సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేత్తనం అమలు చేయాలి ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలి కనీస వేతనంలో 26 వేల రూపాయలు ఇవ్వాలి అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈసిఐ పెన్షన్ తదితర చట్టబద్ధ హక్కుల అమలు చేయాలి కాంట్రాక్ట్ అసోసియేషన్ స్కీమ్ వర్కర్లు క్రమబద్ధకర కోసం ఉద్యమిద్దాం ఉదృతం చేస్తాం అన్నారు.139 మేడేను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమములో పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు హాలింపాష, నాగన్న, నవీద్, రంగస్వామి, గోపాల్, బిచుపల్లి, రాజు తదితరులు పాలుగోన్నారు.

# జాబ్ మేళలో 2,325 ఉద్యోగ పత్రాలు అందించిన కంపెనీ ప్రతినిధులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





కాంగ్రెస్ ప్రభుత్వం డిప్యూటీ సీఎం మధిర నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో స్థానిక రెడ్డి గార్డెన్స్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ముఖ్యంగా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాల కోసం కోసం మొత్తం 5287 మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారిలో అర్హత కలిగిన వారిని 2325 మందిని ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు 600 మందికి పైగా సెకండ్ రౌండ్ కి రమ్మని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి జిఎం ట్రైనింగ్ ఐపీఎస్ రుత్విక్, సీఐ మధు తహసిల్దార్ రాంబాబు కమిషనర్ సంపత్ కుమార్ ,మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కర్నాటి రామారావు, అద్దంకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆఫర్ లెటర్లు అందుకున్న అభ్యర్థులు ఆనందం వర్ణాతీతం ఇంత మంచి అవకాశాన్ని కల్పించినందుకు ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ గ్రామాల సన్నాహక సమావేశాలు - బాల్నే వెంకన్న

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 21 ఏప్రిల్ 2025.



నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు..,

తేదీ:- 22-04-2025.

చెన్నారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల పర్యటన వివరాలు :

1) తిమ్మరాయిహపాడ్ గ్రామంలో ఉదయం 8:30.గంటలకు రాగలరు.

2) జోజిపేట గ్రామంలో 9:30.గంటలకు రాగలరు.

3) చెన్నారావుపేట మండలం కేంద్రంలో 10:30.గంటలకు రాగలరు.

ఈ సన్నాహక సమావేశాలలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,గ్రామ పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,గ్రామ కమిటీలు నాయకులు,పాల్గొనగలరు మనవి.

ఇట్లు
మీ బాల్నే వెంకన్న.
మండల బాధ్యులు, బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడికి అండగా ఉంటూ కంచంలో కి సన్న బియ్యం

లబ్ధిదారులు రాములమ్మ ఇంట్లో భోజనం చేసిన సొడపు వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షులు ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం సన్న బియ్యం పథకం లబ్ధిదారులు రాములమ్మ ఇంట్లో భోజనం చేసిన సొడపు వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షులు మరియు యువజన నాయకులు బంటారం శ్రీనివాస్ గౌడ్ మహమ్మద్ ఫయాజ్ మల్లేష్ అనిల్ సన్న బియ్యం పథకం పేద ప్రజలకు అత్యవసరమైన పథకంగా ఈరోజు రాష్ట్రంలో ప్రతి ఒక్కరు భావిస్తున్నారు ఇంతటి మహాకార్యాన్ని రూపకల్పన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు. తెలియజేశారు

# -గరిష్ట స్థాయికి బంగారం ధరలు

.- -తులం లక్ష రూపాయలు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా గొంతుక):




ప్రపంచ మార్కెట్ల ప్రకారం చూస్తే ప్రస్తుతం పసిడికి మంచి రోజులు వచ్చినట్టుగా అనిపిస్తుంది ఎందుకంటే వీటి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. ఈ క్రమంలోనే నేడు (ఏప్రిల్ 21న) స్పాట్ గోల్డ్ ధర ఒక్కసారిగా 1.7% ఎగబాకి ఔన్స్‌కి %వి%3,383.87 స్థాయికి చేరుకుంది. దీనికి ముందు సెషన్‌లో %వి%3,384 ఆల్‌టైమ్ గరిష్ట స్థాయిని తాకింది. పసిడి ధరలు పెరిగిన నేపథ్యంలో దీనిపై పెట్టుబడులు చేసిన ఇన్వెస్టర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కానీ పసిడిని కొనుగోలు చేయాలని చూస్తున్న వారికి మాత్రం ఈ రేట్లు షాక్ ఇస్తున్నాయి.ఇండియాపై ప్రభావంఈ బంగారం పెరుగుదల ప్రభావం భారతదేశం మీద కూడా పడింది. ఈ క్రమంలో ఏప్రిల్ 21న సోమవారం రోజు భారతదేశంలో బంగారం ధరలు కూడా పంజుకున్నాయి. గుడ్‌రిటర్న్స్ డేటా ప్రకారం, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఇప్పుడు రూ.99,860 కి చేరుకుంది. ఇంకా ఇలానే వృద్ధి కొనసాగితే బంగారం కొనాలనుకున్నవాళ్లు ఇంకొంత ఆలస్యం చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు ఈ ధరలు ఈ వారంలో లక్ష రూపాయల స్థాయికి చేరుకునే ఛాన్స్ ఉందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.పసిడి ధరలు ఎందుకు పెరుగుతున్నాయ్అమెరికా డాలర్ బలహీనపడడం, డొనాల్డ్ ట్రంప్ సుంకాల నిర్ణయం, ఫెడరల్ రిజర్వ్‌తో వివాదం సహా పలు అంశాలు ఈ ధరల పెరుగుదలకు కారణమని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా 10 శాతం సుంకాలను విధించగా, చైనాపై 145 శాతం వరకు సుంకాలు విధించారు. దీనిపై స్పందించిన చైనా కూడా అమెరికా వస్తువులపై 125 శాతం సుంకాలను ప్రకటించింది. ఈ క్రమంలో తాము రాజీ పడేది లేదని చైనా అంటోంది.చైనాతో చర్చలుట్రంప్ గత వారం చైనాతో సుంకాలపై చర్చలు జరుగుతున్నాయని, రెండు దేశాలు వాణిజ్య యుద్ధాన్ని ముగించే ఒప్పందం కుదుర్చుకోగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. మేము చైనాతో మాట్లాడుతున్నాం. వారు చాలాసార్లు సంప్రదించారని ఆయన అన్నారు. కానీ ఈ చర్చలు ఎప్పుడు కొలిక్కి వస్తాయి. ఎప్పుడు పసిడి ధరలు తగ్గుతాయని మరికొంత మంది పసిడి కొనుగోలు చేయాలని చూస్తున్న వారు అడుగుతున్నారు. ఇప్పటికే చైనా కూడా అమెరికాపై ప్రపంచ వాణిజ్య సంస్థకు ఫిర్యాదు చేయగా, తర్వాత ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

# గ్రామీణ ప్రాంతాల వినియోగదారులకు కల్తీ ఆహారంపై అవగాహన అవసరం

కల్తీ యుగంలో అప్రమత్తత తప్పనిసరి %-% సిసిఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ చదలవాడ హరిబాబు
షాద్‌నగర్, ఏప్రిల్ 21 (ప్రజా గొంతుక):




గ్రామీణ ప్రాంతాల వినియోగదారులను కల్తీ ఆహార పదార్థాలపై చైతన్య పరచాల్సిన బాధ్యత అందరిమీద ఉందని కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) జాతీయ ఉపాధ్యక్షుడు డా. చదలవాడ హరిబాబు అన్నారు. సోమవారం షాద్‌నగర్‌లో అగ్మార్క్ డిపార్ట్మెంట్ మరియు సిసిఐ తెలంగాణ స్టేట్ కార్యవర్గం సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.కల్తీ యుగం పెరుగుతోంది%ొ%ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఇప్పటి కాలాన్ని కలియుగం అనాల్సిన అవసరం లేదు, ఇది కల్తీ యుగం” అని వ్యాఖ్యానించారు. పాలు, టీ పొడి, కారం, పసుపు, వెల్లుల్లి పేస్ట్‌లలోనూ, రెస్టారెంట్లలో వాడే నూనెల్లోనూ కల్తీల ప్రభావం పెరిగిందని, ఫ్రిజ్‌లో పాడైపోయిన మాంసం వండుతున్న పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి కల్తీ ఆహారం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, వినియోగదారుల సంఘాలు దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.బ్రాండ్ అంబాసిడర్లకూ శిక్షలు:“అసత్య ప్రకటనలు చేస్తున్న సినీ ప్రముఖులు, బ్రాండ్ అంబాసిడర్లపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవచ్చు. 2019 వినియోగదారుల చట్టం ప్రకారం, ఐదు సంవత్సరాల జైలు శిక్ష, ఐదు లక్షల రూపాయల జరిమానా విధించే అధికారం కమిషన్‌కు ఉంది” అని ఆయన స్పష్టం చేశారు.సిసిఐ రాష్ట్ర అధ్యక్షుడు భీమ్ రెడ్డి వెల్లడన:సిసిఐ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఏడాది జూన్ చివరి నుంచి హైస్కూల్స్, కాలేజీల్లో వినియోగదారుల విద్యార్థుల క్లబ్‌లు ఏర్పాటు చేసి వారిలో చైతన్యం కల్గించేందుకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. బంగారంలో ఇరీడియం వంటి హానికరమైన రసాయనాల వల్ల ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని ఆయన హెచ్చరించారు.నీటిపై ఆందోళన:డా. వెంకన్న బాబు మాట్లాడుతూ, బజార్లలో లభ్యమయ్యే నీలి క్యాన్‌ల నీరు, బ్రాండెడ్ వాటర్ బాటిల్స్‌లో మినరల్స్ లేవని, అవి ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. మున్సిపల్ నీటిని కాచి వడబోసుకుని త్రాగాలని సూచించారు.పానీపూరీ, టేస్టెడ్ సాల్ట్ ప్రమాదకరం:సిసిఐ జనరల్ సెక్రటరీ సుప్రభ మాట్లాడుతూ, పానీపూరీల్లో వాడే నీటిలో ఈకోలియా బ్యాక్టీరియా ఉండే అవకాశముందని, కొంతమంది మరణించిన ఘటనలు కూడా నమోదయ్యాయని తెలిపారు. సిసిఐ తెలంగాణ సెక్రటరీ ప్రవీణ మాట్లాడుతూ, కర్రీ పాయింట్‌ల్లో అధికంగా వాడే టేస్టెడ్ సాల్ట్ వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయని పేర్కొన్నారు.ప్రయోగాలతో చైతన్యం:అగ్మార్క్ డిపార్ట్మెంట్ చీఫ్ కెమిస్టు సుభాషిని, జూనియర్ కెమిస్టు కుసుమ కుమారిలు కల్తీ పదార్థాలను గుర్తించే విధానాలను చిన్న చిన్న ప్రయోగాల ద్వారా చూపించారు. కల్తీ పసుపు, మిరియాలు, కారం, తేనె, నెయ్యి, రంగు కలిపిన బఠానీలు వంటి ఉదాహరణలు చూపించారు.ఇతర ప్రముఖుల సందేశాలు:ఈ సమావేశంలో గ్రంథాలయ వైస్ చైర్మన్ నక్క బాలరాజ్, వీరేష్, ఐయూబ్ ఖాన్, సువర్ణ, మాధురి, గోపాల నారాయణ, సత్యనారాయణ రెడ్డి, మల్లికార్జున నాయక్ తదితరులు ప్రసంగించారు.పాల్గొన్నారు:రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నర్సింలు, అర్జున్ రెడ్డి, బాలరాజ్, వెంకట రమణ, ప్రభు, ఆంజనేయులు గౌడ్, శ్రీరాముల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్లాట్ బుకింగ్ విధానం రద్దు చేయాలి

పాత విధానమే ముద్దు కొత్త విధానం వద్దు
సూర్యాపేట దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షులు తన్వీర్ హుస్సేన్
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 21)సూర్యాపేట:

ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానాన్ని తొలగించి పాత పద్ధతి ద్వారానే రిజిస్ట్రేషన్లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూర్యాపేట దస్తావేజు సంఘం అధ్యక్షులు తన్వీర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో స్లాట్ బుక్ విధానాన్ని రద్దు చేసిందని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ విధానాన్ని అమలు చేయడం వలన కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. స్లాట్ విధానంతో రానున్న రోజుల్లో డాక్యుమెంట్ రైటర్స్ జీవన ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీంతో వినియోగదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మా బాధలు పట్టించుకోవాలని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానానికి వ్యతిరేకంగా దస్తావేజులేఖర్లు పెన్ డౌన్ బంద్ పాటించడం జరుగుతుందన్నారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ గుడుగుంట్ల అంబేద్కర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఆకునూరి మురళీ మనోహర్ రావు, కందిమల్ల మధుసూదన్, గౌరవ సలహాదారులు ఎండి గౌస్ ఖాన్, రవీందర్ రావు, గట్టు మహేందర్, వీర్లపాటి వెంకన్న, మారోజు విక్రమ్ కుమార్, చెరుకు శ్రీనివాస్, కొల్లూరు సోమయ్య, వినయ్ కుమార్, నజీర్, పసుపులేటి సతీష్, రజినీకాంత్, సాయి, విక్రమ్, నజీర్ బాషా, ఉపేంద్రాచారి, జానయ్య, ప్రతాప్, ఉపేందర్, వెంకన్న, చైతన్య, సందీప్, నరేష్, హరీష్, మహేష్, ఉమారాణి, మదీన, వల్రే శివ తదితరులు పాల్గొన్నారు.



# అపర భద్రాద్రీ ఇల్లంతకుంట బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు

2025 శ్రీరామనవమి-వార్షిక బ్రహ్మోత్సవములు.
శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, ఇల్లంతకుంట
ఆలయ చైర్మన్ ఇంగీలే రామారావు..
ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్



కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో' శ్రీరామనవమి-2025 వార్షిక బ్రహ్మోత్సవముల' ముగింపు సందర్భంగా ఏప్రిల్ 22వ తేదీ, మంగళవారం ఉదయం 9 గంటలకు,భక్తుల సమర్పించిన హుండీలను లెక్కింపు చేయనున్నారు.ఆలయ చైర్మన్ ఇంగీలే రామారావు మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు డ్రెస్ కోడ్ (లుంగీ బనియన్) కు అనుగుణంగా హాజరు కావాలని సూచించారు. హుండీ లెక్కింపు ద్వారా సేకరించే నిధులు ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించబడుతాయి అని వారు తెలియజేశారు. ఈ పుణ్యకార్యానికి భక్తులు అధికంగా హాజరై, తమ సేవా స్ఫూర్తిని వ్యక్తపరచాలని ఆలయ చైర్మన్ రామారావు భక్తులను ఆహ్వానించారు.ఈ లెక్కింపు దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో, భక్తుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించబడుతుందని ఆలయ చైర్మన్ తెలిపారు.

# వరంగల్ సభను విజయవంతం చేద్దాం వాల్ పోస్టర్లు విడుదల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం, కందుకూరు మండలంలోని సామ నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్లో ఈ నెల 27వ తేదీన జరగబోయే రజ తోచ్చవ వాల్ పోస్టర్ నుమండల పార్టి అధ్యక్షుడు మన్నె జయేందర్ అధ్యక్షతన రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ ఛైర్మెన్ సూరసాని సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చెంద్రశేఖర్,మహేశ్వారం నియోజకవర్గం సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి, పొట్టి ఆనంద్,సూరసాని రాజశేఖర్ రెడ్డి. అనొగౌని దామోదర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెండ్ మేఘనాథ్ రెడ్డి. సర్పంచ్ లు శేఖర్, శ్రీనివాస్. కటికపల్లి నరేందర్, బాచుపల్లి సర్పంచ్ యాలాల శ్రీనివాస్. ఎంపీటీసీ లుదాసర్లపల్లి దేవేందర్, కుమార్, సూరసాని దర్శన్ రెడ్డి,సామ ప్రకాష్ రెడ్డి,గుయ్యని సామయ్య. రావిచేడు యాదయ్య,సాయిరెడ్డి గూడ గోవర్దన్ దేరంగుల జంగయ్య, ఢిల్లీ పాండు,మాదాపూర్ కుమార్, గుల్వి జైపాల్, పిట్టల పాండు తేజు నాయక్, రవి నాయక్. శ్రీశైలం.తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ దీక్షిత్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే

సైకాలజిస్ట్ పోగు అశోక్ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 21 :



పరీక్షలు విద్యార్థి జీవితంలో ఒక భాగం మాత్రమే .అదే జీవితం కాదు అని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పోగు అశోక్ విద్యార్థులకు సూచిస్తున్నారు. పరీక్షలు వారి జ్ఞానాన్ని, సామర్థ్యాలను అంచనా వేయడానికి ఉపయోగపడతాయి. అయితే, కొన్నిసార్లు విద్యార్థులు పరీక్షల్లో ఆశించిన ఫలితాలు సాధించలేకపోవచ్చు, ఫెయిల్ కావచ్చు. పరీక్షల్లో వైఫల్యం అనేది విద్యార్థులకు నిరాశను, బాధను కలిగించవచ్చు. అయితే, ఈ వైఫల్యాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం వైఫల్యాన్ని ఎదుర్కోవడం ఎలా?పరీక్షల్లో వైఫల్యం ఎదురైనప్పుడు, విద్యార్థులు కొన్ని ముఖ్యమైన విషయాలను గుర్తుంచుకోవాలి:నిరాశ చెందకండివైఫల్యం అనేది అంతం కాదు. ఇది ఒక అడ్డంకి మాత్రమే. దీనిని అధిగమించడానికి ప్రయత్నించాలి కారణాలను విశ్లేషించండి ఎందుకు ఫెయిల్ అయ్యామో తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. దీనివల్ల భవిష్యత్తులో తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవచ్చు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడండి మీ బాధను, సమస్యలను వారితో పంచుకోండి. వారు మీకు సరైన సలహా ఇవ్వగలరు మరియు మద్దతుగా నిలబడగలరు పునఃప్రారంభించండి ఓటమిని ఒక గుణపాఠంగా తీసుకోండి. మరింత కష్టపడి చదవడానికి మరియు బాగా సన్నద్ధం కావడానికి ఇది ఒక అవకాశం. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించండి ఒకవేళ ఈ రంగం మీకు సరిపడకపోతే, ఇతర ఆసక్తి ఉన్న రంగాలను అన్వేషించడానికి ఇది సరైన సమయం కావచ్చు. ప్రతి ఒక్కరికీ వారి స్వంత ప్రత్యేక నైపుణ్యాలు మరియు ఆసక్తులు ఉంటాయి పిల్లలతో కలిసి కూర్చుని వైఫల్యానికి గల కారణాలను శాంతంగా చర్చించండి. చదువులో లోపాలు ఉన్నాయా, పరీక్షల సమయంలో ఒత్తిడికి గురయ్యారా లేదా ఇతర ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకోవడానికి పిల్లలను వారి వైఫల్యానికి నిందించడం లేదా ఇతరులతో పోల్చడం వారిలో మరింత నిరాశను కలిగిస్తుంది. "నువ్వు సరిగ్గా చదవలేదు" లేదా "నీ స్నేహితులు బాగా చేశారు చూడు" వంటి మాటలు వారిని మరింత కుంగదీస్తాయి ప్రోత్సాహాన్ని అందించాలి వైఫల్యం అనేది అంతం కాదని, అది ఒక గుణపాఠమని వారికి అర్థమయ్యేలా చెప్పాలి. "నువ్వు కష్టపడ్డావు, కానీ ఈసారి ఫలితం రాలేదు. వచ్చేసారి మరింత బాగా ప్రయత్నిద్దాం" వంటి ప్రోత్సాహక పదాలు వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి వారికి సమయం కేటాయించండి పిల్లలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి మీ సమయం మరియు శ్రద్ధ చాలా ముఖ్యం. వారితో మాట్లాడటం, వారిని వినడం మరియు వారికి మద్దతుగా నిలవడం ద్వారా వారిలో భరోసా నింపవచ్చు నిరంతరం ప్రేమను చూపించండిలి : ఫలితాలు ఎలా ఉన్నా, మీ ప్రేమ మరియు మద్దతు ఎప్పటికీ మారదని వారికి తెలియజేయండి. మీ ప్రేమ వారిని మానసికంగా దృఢంగా ఉంచుతుంది. ఈ సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన మార్గదర్శకత్వం మరియు మద్దతు ఇవ్వడం చాలా కీలకం. వారిని నిందించకుండా, వారి భావాలను అర్థం చేసుకుని, వారికి ప్రోత్సాహాన్ని అందిస్తే, వారు ఈ కష్టాన్ని అధిగమించి భవిష్యత్తులో విజయం సాధిస్తారు. తల్లిదండ్రుల ప్రేమ మరియు మద్దతు పిల్లలకు ఒక బలమైన పునాదిలా నిలుస్తాయి. ఈ సందర్భంగా మానసిక ఒత్తిడి, నిరాశ నిస్పృహలకు లోనైనట్లయితే వెంటనే తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ వారి ఫోన్ నెంబర్లు 9391117100,9440890073 నెంబర్లలో ఫోన్ చేసి సరైన సలహాలు సూచనలు మద్దతును తీసుకోవాల్సిందిగా కోరుచున్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో ఈస్టర్ పర్వదినం సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు జీసస్ గ్రేస్ సోడా ఫ్రూట్స్ జ్యూస్ సెంటర్ వ్యవస్థాపకులు ఉపేంద్ర పాల్ భరత్ పాల్ నిన్న ఈస్టర్ పర్వదినం సందర్భంగా సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హారిణి భోజనం అందజేసిన ఉపేందర్ పాల్ కి మరియు కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా వారికి వారి కుటుంబ సభ్యులకు ఉండాలని ప్రార్థించారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

# భూభారతి చట్టం ద్వారా భూ సమస్య సత్వర పరిష్కారం దేప భాస్కర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కాకి ఈశ్వర్ పంక్షన్ హాలులో మహేశ్వరం మండల తహసిల్దార్ సైదులు ఆధ్వర్యంలో. "భూ భారతి చట్టం" పై రైతులకు అవగాహన సదస్సు పాల్గొన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఉన్న ధరణి అంతా తప్పుల తడక అన్నారు. అది కేవలం మాజీ ముఖ్యమంత్రి కుటుంబీకులకే ఉపయోగపడ్డదన్నారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూమి కుంభకోణాలును ప్రభుత్వ భూములను భూ భారతి ద్వారా ప్రజలకు చెందేలా చేస్తామని అన్నారు..భూమి ఉన్న ప్రతి ఒక్కరికి వారి భూమి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని, ఈ చట్టం గ్రామ గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నామని, గతంలో భూమి సమస్యలు గ్రామాలలో చాలా ఉండేవని ఆ సమస్యలు అధికారుల ద్వారా పరిష్కారం కాకపోతే కోర్టుల చుట్టూ తిరిగి సమస్య పరిష్కారం అయ్యేది కాదని, ఇప్పుడు నిజమైన రైతుకు మేలు చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేసి ఈ భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతుందన్నారు.

# అదిలాబాద్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సదస్సు ముఖ్య అతిథులుగా సెవెళ్ల మహేందర్, ఎంపీ నాగేష్ అదిలాబాద్, ఏప్రిల్ 21(ప్రజా గొంతుక )



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని బీజేవైఎం జిల్లా శాఖ ఏర్పాటు చేయగా, అధ్యక్షత వహించిన వారు బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద.సదస్సుకు ముఖ్య అతిథులుగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ , అదిలాబాద్ పార్లమెంటు సభ్యుడు నాగేష్ హాజరై ప్రసంగించారు. "డాక్టర్ అంబేద్కర్, రూపొందించిన భారత రాజ్యాంగం ప్రతి భారతీయుని గర్వకారణం. ఈ రాజ్యాంగ విలువలను ప్రతి గ్రామానికి చేర్చడం కార్యకర్తల బాధ్యత" అని వారు అన్నారు.ఈ సందర్భంగా మహేందర్, మాట్లాడుతూ, "కాంగ్రెసు పాలనలో రాజ్యాంగాన్ని అనేకసార్లు తుడిచిపెట్టే ప్రయత్నాలు జరిగాయి. కానీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అంబేద్కర్ కి నిజమైన గౌరవం ఇచ్చిన పార్టీ," అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, యువమోర్చా సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ జీవితం, భావజాలం,సమాజంపై ఆయన ప్రభావంపై చర్చించుతూ అనేక అంశాలను ఉపస్థాపించారు.

# భూభారతి అవగాహన సదస్సు లో... మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా : ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి , తెలంగాణ రాష్ట్ర టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ చల్లా నర్సింహారెడ్డి గారు, తెలంగాణ రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ రెడ్డి రామ్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి , జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మరియు అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ పాల్గొన్నారు...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి (భూమి హక్కుల చట్టం -2025 ) పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూభారతి ద్వారా భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని మంత్రి గారు అన్నారు. గతంలో ధరణి సమయంలో భూముల సమస్యలు పరిష్కారం జరగక రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన, ఈ కొత్త చట్టం భూ భారతి ద్వారా కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ చట్టంపై రైతులందరూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఆర్ఓఆర్ అప్డేషన్ చేసే అవకాశం లేదని, భూ భారతిలో అప్డేట్ చేసే అవకాశం ఉందని, మొఖా మీద ఉన్న రైతు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సవరణ చేసే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సక్సెసన్ విషయంలో సైతం ధరణిలో ఆప్డేషన్ కు అవకాశం లేదని, భూభారతిలో చేసుకోవచ్చని చెప్పారు. సక్సేషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసిల్దారు విచారణ చేసి మ్యుటేషన్ చేయాలని, లేకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వే విషయంలో గతంలో అసైన్మెంట్ భూములు వివాదాలు ఉంటే వాటికి ధరణిలో పరిష్కారం లేదని, భూ భారతిలో టైటిల్ ఫ్లో చార్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాని ద్వారా మళ్ళీ సవరణ చేసి అసలు హక్కుదారులకు పట్టా ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. భూ భారతి చట్టం ద్వారా 90 శాతం రైతుల భూ సమస్యలను పరిష్కారం ఇక్కడే జరుగుతుందని, కేవలం 10 శాతం మాత్రం ఆర్డిఓ స్థాయిలో, కలెక్టర్ స్థాయిలో ఉంటాయని చెప్పారు. మొఖా మీద ఉన్న వారి పేర్లను ఖాతాలో ఎక్కించడం జరుగుతుందని, అన్ సైన్డ్ ఖాతాలు ఉంటే గతంలో ఉన్న పట్టా పాస్ బుక్ ఆధారంగా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నూతన చట్టానికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి రైతులకు, ప్రజలకు వివరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలపై పరిశీలన సమీక్షా సమావేశం..

ఓదెల ఎంఈఓ వై.రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం







ఓదెల మండల కేంద్రంలోని ఎం.ఆర్.సి కార్యాలయం లో ప్రధానోపాధ్యాయుల, డైట్ కాలేజీ కరీంనగర్ శిక్షణ ఉపాధ్యాయుల సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు, వై. రమేష్ ఎంఈఓ ఆధ్వర్యం లో ఓదెల మండలంలో ఎంపిక కాబడిన 20 ప్రభుత్వ పాఠశాలల్లో కరీంనగర్ డైట్ కాలేజీ శిక్షణ ఉపాధ్యాయులు అఖిల, అమూల్య వెరిఫికేషన్ నిర్వహించారు, దీనిలో భాగంగా యు-డిస్ లో నమోదు చేసిన సమాచారం క్రాస్ వెరిఫికేషన్ కోసం 20 పాఠశాలలను ఏప్రిల్ 16 నుండి21 వరకు ప్రత్యక్షంగా పాఠశాల భవనాలు, తరగతి గదులు, మూత్రశాలలు, త్రాగునీరు, ల్యాబ్ ఫర్నిచర్, క్రీడా స్థలం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు , మధ్యాహ్న భోజనం, కిచెన్ గార్డెన్, విద్యార్థుల, ఉపాధ్యాయుల వివరాలను సేకరించారు. డైట్ కాలేజీ శిక్షణ ఉపాధ్యాయులను, %జ్రా% సి ఆర్ పి లను ఎంఈఓ ఓదెల సమన్వయ పరిచారు. ఈ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది మరియు డైట్ కాలేజీ కరీంనగర్ శిక్షణ ఉపాధ్యాయుల యొక్క సేవలను కొనియాడుతూ,, వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య, ఎం. లక్ష్మీనారాయణ కేజీబీవీ ఓదెల కె. జ్యోతి మహేందర్ రెడ్డి యుపిఎస్ హరిపురం.రమేష్, పిఎస్ ఎం.కె.నగర్ నాగరాజు సీపీస్ ఓదెల అశోక్ పిఎస్ కొలనూర్ఎంఆర్సి కార్యాలయ సిబ్బంది డి.వెంకటేష్ .కుమార్,టీ.ఓంకార్,బి.రజిత టీ.రాజేందర్, ఏ.తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి : జెడ్ సి ఉపేందర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 21 (ప్రజాగొంతుక) :




శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా ,పటాన్‌చెరు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 27 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 8, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 11, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 5 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు.




# వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్యలు రావద్దు : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 21 (ప్రజాగొంతుక) :

తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశనిర్ధేశంలో అధికారులు అభివృద్ధి,సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హాఫీజ్?పేట్ డివిజన్ పరిధిలోని జలమండలి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి, కొండాపూర్,లింగంపల్లి,హాఫీజ్ పెట్ మాదాపూర్ డివిజన్ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం,డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబంధులు తలెత్తకుండా చూడాలని,బస్తీలలో కొంత భాగం డ్రైనేజీ ఔట్ లెట్ సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజలు,బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లె లో ట్రాక్టర్ కిందపడి వ్యక్తి మృతి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుండ్లపల్లి గ్రామంలో ట్రాక్టర్ కిందపడి చనిపోయిన సంఘటన చోటు చేసుకుంది ఈ విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై దీకొండ రమేష్ విచారం చేపట్టారు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఎడవల్లి రాజు రెడ్డి వయసు 56 సంవత్సరాలు గుండ్లపల్లె గ్రామానికి చెందిన వ్యక్తి తన పొలం కోయమని అదే గ్రామానికి చెందిన అనంతరెడ్డి తన వరి పొలం హార్వెస్టర్తో పోస్తుండగా రాజిరెడ్డి తన పొలం పోయమని అనంతరెడ్డిని అడిగాడు అనంతరెడ్డి తన పొలం కోసిన తర్వాత రాజిరెడ్డి పొలం కోస్తారని చెప్పడంతో వరి కోస్తున్న సందర్భంగా రాజిరెడ్డి కూర్చొని ఉండగా అనంతరెడ్డి నిర్లక్ష్యంగా తన ట్రాక్టర్ తీయడంతో తలకు తీవ్ర గాయాలు కాగా వెంటనే 108 అంబులెన్స్ లో ఆస్పటల్ తరలించే క్రమంలో చనిపోయాడని కొడుకు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు

# కొడుకుమీదఉన్న ప్రేమతోపాలుఅభివృద్ధికార్యక్రమాలు

– మంగ శ్రీనివాస్ రెడ్డి ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



సమాజ సేవే పరమావధిగా జీవితం సాగిస్తున్న రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి దంపతులు తమ కుమారుడు రాగిడి ప్రజ్ఞా నాథ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజుల పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం నాలుగు ఫాన్లు అందజేశారు, జీలకుంట గ్రామానికి చెందిన ఈ దంపతుల కుమారుడు ప్రజ్ఞా నాథ్ రెడ్డి అనారోగ్యం కారణంగా కన్నుమూసి తల్లిదండ్రులకి తీరాన్ని శోకాన్ని మిగిల్చారు, అప్పటినుంచి తమ కొడుకు మరణం నుంచి బయటకు రావడానికి కుమారుడి పేరిట సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.వీటిలో భాగంగా జీలకుంట, కొమిరె గ్రామాల్లో బాల వికాస వారి సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయడం జరిగింది.వీటితో పాటు గత 7సంవత్సరాలుగా అనేక రకాల సేవ కార్యక్రమాలు చేస్తూ అందరికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు,ఈ సందర్భంగా మంగ శ్రీనివాస్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ,, తమ కొడుకు తమ నుంచి భౌతికంగా దూరం అయినా కూడా అతని జ్ఞాపకార్థం ఇలా సేవలు చేస్తూ తమ కొడుకును చిరంజీవిగా చేసుకుంటున్నామని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి , సామజిక సేవకు మునుమందు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.మంగ శ్రీనివాసరెడ్డి దంపతులు చేస్తున్న సామజిక కార్యక్రమాలను ప్రశంసిస్తూ ముదిరాజ్ ల తరపున పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




# ఎస్సీ,ఎస్టీన్యాయవాదుల నూతన కార్యవర్గం ఏర్పాటు...

అధ్యక్షుడిగావిజయకుమార్.ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జాతీయఎస్సీఎస్టీన్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మరియు (తెలంగాణ హైకోర్టు న్యాయవాది) బేరాపాక జయకర్,ఆదేశానుసారంజోగులాంబగద్వాలజిల్లాఎస్సీ,ఎస్టీన్యాయవాదులనూతనఅసోసియేషన్ కమిటీ నిర్మాణం జరిగినది.ఈ నూతన కార్యవర్గానికిఅధ్యక్షుడిగా ఎన్ విజయకుమార్ (గద్వాల)ఉపాధ్యక్షుడిగాయాకోబ్(అల్లంపూర్)జనరల్ సెక్రెటరీగా వి నాగయ్య (అలంపూర్), జాయింట్ సెక్రెటరీగా కే నరసింహ (అలంపూర్), ట్రెజరర్,గాకార్గిల్,సలహాదారులుగా అడ్డాకుల మధు,ఎన్ శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా రవీంద్రబాబు, టి లక్ష్మన్న, రవికుమార్, వెంకట్ రాములు, కె పవన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎంపికైన విజయ్,కుమార్,మీడియాతో మాట్లాడుతూ, ఎస్సీ,ఎస్టీన్యాయవదుల సమస్యలపరిష్కారానికి తమ కార్యవర్గం కృషి చేస్తుందని నూతన అధ్యక్షుడు విజయ్ కుమార్ అన్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజా గొంతుక ఎలిగేడు/ఇరుగురాల ప్రశాంత్



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పనులు పరిశీలించి కూలీలతో మాట్లాడుతూ పని కొలతలు వివరాలు కూలీల డబ్బులు అలా జమవుతున్నాయని పని స్థలాల్లో కూలీలకు కావలసిన సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు ఎమ్మార్వో బసీరుద్దీన్,ఎంపీ ఓ కిరణ్, ఏపీవో గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కీ.శే.జర్నలిస్ట్ వెంపటి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ




హుజూర్నగర్ ప్రజా గొంతుక న్యూస్2021 ఏప్రిల్ 21న కరోనా మహమ్మారి కాటుకు మరణించిన హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మిత్రుడు వెంపటి శ్రీనివాస్ 4వ వర్ధంతి సందర్భంగా సోమవారం టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ నందు అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో కీ.శే. వెంపటి శ్రీనివాసును స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ నవాబ్ జాని,బయ్యారపు రవీంద్ర, నందిగామ నాగేంద్ర కుమార్, కొత్తపల్లి మధు సూదన్, కొల్లోజు నాగేంద్రా చారి తదితరులు పాల్గొన్నారు

# మియాపూర్ గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి ప్రతినిధి ఏప్రిల్ 21:పెబ్బేరు ప్రాజెక్టు చిన్నంబావి మండలంలో మియ్యాపూర్ గ్రామంలో పోషణ పక్వాడ ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోషకాలు గల ఆహారం చిరుధాన్యాలు, ఆకుకూరలు కూరగాయలు, పండ్లు,పాలు, తృణధాన్యాలు, స్థానికంగా అందుబాటులో ఉండే ఆహారం తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా, పంచాయతీ సెక్రటరీ రమేష్, అంగన్వాడి టీచర్లు అనురాధ, సుజాత, ఆశ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకున్నవారు మధ్యాహ్నం లోపు సమర్పించాలి..



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంరాజీవ్ యువ వికాసం క్రింద ధరఖాస్తూ చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు ధరఖాస్తు చేసుకున్న ఆన్లైన్ ఫారం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరం పత్రం, ఆధాయ ధ్రువీకరణ పత్రం ఏదైనా రంగములో ప్రావీణ్యం వున్న సర్టిపికెట్ లు మరియు ఒక పాస్ ఫొటో తో సహా మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు మంగళవారం మధ్యాహ్నం 12:00 గ. ల వరకు సమర్పించలని. ఓదెల మండల యం. పి. డి. ఓ జీ. తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఐఎన్టియుసి ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం పెద్దపల్లి ఆర్డీవో ఆఫీస్ నుండి ఫీల్డ్ అసిస్టెంట్లు ఆర్డీవో ఆఫీస్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి డిఆర్డిఓ పిడిని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందర్ జనరల్ సెక్రెటరీ, విజయ్ మోహన్ ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఐ ఎన్ టి సి రాష్ట్ర కోశాధికారి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవాల ప్రసాద్, పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ వేల్పుల దేవేందర్, ఉపాధ్యక్షులు ముప్పిడి నగేష్, జిల్లా బాద్యులు ఉప్పులేటి పవన్ వివిధ మండలాల అధ్యక్షులు, మంథని అర్జున్, సుల్తానాబాద్ రమేష్ ఎలిగేడు సంపత్, పెద్దపల్లి రమేష్, ధర్మారం రమేష్, కాల్వ శ్రీరాంపూర్ శ్రీనివాస్, రామగుండం రాజేష్ , వివిధ గ్రామాల క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# కుల, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేసినా, పోస్ట్ లు పెట్టినా చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవు



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది ఏప్రిల్ 21)మెదక్ జిల్లా ప్రజలకు తెలియజేయినది ఏమనగా శాంతి భద్రతల దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, రెండు వర్గాలు గాని, గ్రూప్ ల మధ్య గాని, కుల, మతాల మధ్య గాని ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా, విద్వేషాలు రెచ్చగొట్టే వాఖ్యలు చేసినా, సోషల్ మీడియా వేధికగా పోస్టులు పెట్టిన, ఫార్వర్డ్ మెసేజ్ లు చేసిన ఉపేక్షించేది లేదని, అట్టి వ్యక్తులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ హెచ్చరించారు.